
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్


ఆదివారం 13, ఆగస్టు 2017, పేజీలు 20

క్షణికావేశం.. నాలుగక్షరాల ఈ పదం వారిని విచక్షణను కోల్పోయేలా చేసింది.. మృగంగా మార్చింది.. సరిదిద్దుకోలేని తప్పు చేయించింది.. ఎన్నో కుటుంబాల్లో శోకాన్ని నింపింది.. ఎడబాటుకు గురి చేసింది.. చేసిన తప్పునకు కటకటాల పాలు చేసింది.. జైలు గోడల మధ్యకు నెట్టింది..

....



పెట్రోల్ పోస్తున్న ఖైదీ



సండే స్పెషల్
SUNDAY SPECIAL

చీకట్లోంచి.. వెలుగుల్లోకి



ఆ జైలు గోడలు వారిలో మార్పును తెచ్చాయి... చేసిన తప్పు తెలుసుకునేలా చేశాయి.. తమ తప్పు వల్ల కుటుంబాలు అనుభవిస్తున్న గుండెకోతను కళ్లకు కట్టాయి.. ఆ కళ్లలోంచి పశ్చాత్తాపమనే కన్నీటి చుక్కలు రాలుతున్నాయి.. అలా వచ్చిన సత్ప్రవర్తనతో చీకట్లో ఉన్న వారిని సంస్కరణల్లో భాగంగా జైళ్ల శాఖ వెలుగులోకి తెచ్చింది. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో ఉపాధి కల్పిస్తోంది. 'మా వల్ల వారు ఒక్క రోజులో చనిపోతే మేము రోజూ చస్తూ బతుకుతున్నాం. ఒక్క అవకాశం ఇస్తే మారిన మనుషుల్లా కుటుంబం కోసం, సమాజం కోసం బతుకుతాం' అంటున్న జీవిత ఖైదీల మనోగతమే 'ఆంధ్రజ్యోతి' ఆదివారం ప్రత్యేక కథనం..

\- మహబూబ్‌నగర్

11



జిల్లా కేంద్రంలోని పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న జీవిత ఖైదీలు

క్షణికావేశంలో తప్పు చేశా

క్షణికావేశంలో చేసిన తప్పు కారణంగా నరకం అనుభవిస్తున్నా. కౌటుంబ కలహాలతో 2009 లో భార్యతో గొడవ పడ్డాను. కర్రతో కొట్టిన ఒకే దెబ్బతో ఆమె చనిపోయింది. ఆవేశంలో చేసిన తప్పునకు ఇప్పుడు అనుభవిస్తున్నాను. 2014లో నాకు జీవిత ఖైదు పడింది. ప్రతి రోజూ బాధపడుతూనే ఉన్నాను. మళ్లీ ఇలాంటి తప్పు జీవితంలో చేయను. ఇక్కడ పని చేయగా వచ్చిన డబ్బులలో కొంత తీసుకున్న రుణం కింద జమ అవుతుండగా, మిగతా సొమ్ము కుటుంబ సభ్యులకు పంపుతున్నా.

\- సైదులు, బొమ్మన్‌పల్లి, అచ్చంపేట

- పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న జీవిత ఖైదీలు
- సంస్కరణల పేరిట జైళ్ల శాఖ ఉపాధి అవకాశాలు
- క్షణికావేశంలో తప్పు చేశాం
- జైలు జీవితం పాఠాలు నేర్పింది
- శిక్ష కన్నా కుటుంబానికి దూరమయ్యామన్న బాధే నరకం
- అవకాశం ఇస్తే మారుతాం: నేరస్థులు

ఘనంగా ఎర్రసత్యం వర్ధంతి

3




ఎర్రసత్యం విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

కృష్ణా జలాల్లో సింహభాగం
కేటాయించాలి

- ఉమ్మడి పాలమూరు-రంగారెడ్డి జిల్లాలకే ప్రాధాన్యం ఇవ్వాలి
- భూమి, జనాభా, వర్షపాత రహితం ఆధారంగా నదీ జలాలను పంచాలి
- పాలమూరు-రంగారెడ్డిని రెండు భాగాలుగా చేపట్టాలి
- పాలమూరు అధ్యయన వేదిక, జిల్లా జేపీసీ డిమాండ్
- రేపు రౌండ్ టేబుల్ సమావేశం

10



జూరాల ప్రాజెక్టు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

భూగర్భజలం పెరగాలి..



● వెంకటేశ్వర్లు, ఏడీఏ

పాలమూరు: జిల్లాలోని రైతులు ఎవరికి నచ్చిన పంటను వారు వేసుకోవటం మానేయాలి. ప్రభుత్వ వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించాలి. భూగర్భ జలాలు పెరగాల్సిన అవసరం ఉంది. రైతులు అధికమొత్తంలో వరిని సాగుచేసేందుకు నారుపోసుకుని వర్షం కోసం ఎదు రు చేస్తున్నారు. పదేళ్లనుంచి ప్రతి ఆగస్టునెలలో మంచి వర్షాలు వస్తుండటంతో రైతులు వర్షంపై ఇంకా ఆశలు పెట్టుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పంటలను కాపాడుకోవటానికి చిన్నచిన్న సూచనలు పా టించి పంటలను కాపాడుకోవాలని మహబూబ్‌నగర్ ఏడీఏ వెంకటేశ్వర్లు రైతులకు చెబుతున్నారు. ఆంధ్రజ్యోతితో ఆయన ముచ్చటించిన వివరాలు ఇలా ఉన్నాయి....

ఆగస్టులో మంచి వర్షాలొస్తాయా?

ఆగస్టు నెలలో సాధారణ వర్షపాతం 121 మిల్లీ మీటర్లు... దానికి 2007లో 149.9, 2008లో 177.8, 2009లో 146.9, 2010లో 181.8, 2011లో 155.1, 2012లో 127.8, 2013లో 154.6, 2014లో 147.4, 2015లో 122.93, 2016లో 121.00, 2017లో నేటివరకు కేవలం పది మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ దశలో వర్షాదార పంటలన్నీ పూత దశలోనే ఉన్నాయి. మరో 10-15రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే పంట దిగుబడులు విపరీతం (70శాతం)గా తగ్గే అవకాశం ఉంది. వరుణ దేవుడుడు ఒకటి, రెండు వర్షాలు కరుణిస్తేనే రైతులు గడ్డు పరిస్థితిని దాటలేరు.

వర్షాభావ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి?

రైతులు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఒక్క గ్రాము యూరియాకు ఒక్కలీటర్ నీటిని కలిపి మొక్కజొన్న పంటకు స్ప్రేచేసుకుంటే వారం, పదిరోజులపాటు వర్షం రాకపోయినా పంటను కాపాడుకోవచ్చు. స్థానిక వ్యవసాయ అధికారులు సూచనలు పాటించాలి. ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొగలమనే అధిక ఆత్మవిశ్వాసం మంచిదికాదు. ప్రభుత్వ అధికారులు వాస్తవాలను అంచనా వేసి చెబుతున్న విషయాన్ని రైతులు ఆలోచించాలి.

పంటలు కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు?

పత్తి, మొక్కజొన్న, జొన్న పంటల్లో సాగుచేసిన దాంట్లో దాదాపు 70శాతం పంట ఎండిపోయే పరిస్థితి నెలకొంది. తాజాగా ఎండిపోకుండా ఉన్న పంటలను సంరక్షించుకునేందుకు అందుబాటులో నీటి వనరులుంటే ఒక్క తడి నీరిస్తే కొంతమేరకు దిగుబడులు పొందవచ్చు. వాస్తవానికి ఆగస్టులో స్వల్పకాలిక పంటలనే సాగుచేసుకోవాలి. డ్రమ్ సీడర్‌ద్వారా స్వల్పకాలిక రకాల విత్తనాలను విత్తుకుంటే మంచి దిగుబడులే వస్తాయి. ఈ పద్ధతిలో 100నుంచి 110రోజుల్లో పంట కాలం ముగిసే ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోన, 1010, బతుకమ్మ వంటి రకాలను సాగుచేసుకోవటానికి అనుకూలంగా ఉంటుంది.

పక్క మండలాల్లో ఏ పంట ఎంత వేశారు?

కొస్గి మండలంలో 13702 హెక్టార్లకు గాను 10401హెక్టార్లలో వేశారు. వర్షాలు బాగున్నాయని వరిపంటను 2028హెక్టార్లగాను 1012 హెక్టార్లలో వేసుకున్నారు. జొన్న-1206, మొక్కజొన్న-926, కందులు-4998, పత్తి-505, ఆముదం-72, పెసర్లు-296, కూరగాయలు-68 హెక్టార్లలో సాగుచేశారు. మద్దూరు మండలంలో 12487హెక్టార్లకుగాను 11453హెక్టార్లలో అన్ని పంటలను వేసుకున్నారు. వరిని 1221హెక్టార్లకుగాను 603హెక్టార్లలో వేశారు. జొన్న-2730, మొక్కజొన్న-68, కందులు-6775, పత్తి-438, ఆముదం 434, పెసర్లు-552, కూరగాయలు-31హెక్టార్లలో వేసుకున్నారు. ఈ మండలాల్లో కూరగాయలు కూడా వేసుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఉండకుండా చూసుకుంటారు.

మన జిల్లాలో కొత్తగా చేరిన గండీడ్‌లో పంటలు?

మండలంలో 5032హెక్టార్లకు గాను 7680హెక్టార్లలో అన్ని రకాల పంటలను సాగుచేసుకున్నారు. వరిని 2468హెక్టార్లలో సాగుచేయాల్సి ఉండగా 630హెక్టార్లలో సాగుచేశారు. జొన్న-1862, మొక్కజొన్న-2640, కందులు-2083, సజ్జలు-50, పొద్దుతిరుగుడు-85, పెసర్లు -30, కూరగాయలు-75హెక్టార్లలో సాగుచేసుకున్నారు. గండ్వీడ్ మండలంలో కూరగాయలు అధికంగా సాగుచేసుకోవటం ముందునుండి అవాటు.

ఎండాకాలంలో ఎలాంటి పంటలేసుకోవాలి?

ఆగస్టు మాసంలో సాగుకు సరిపోయేంత వర్షం కురిస్తే ఎర్లీ యాసంగిలో సాగయ్యే స్వల్పకాలిక పంటలను వర్షాధారంగా సాగుచేసుకోవాలి. ప్రధానంగా నువ్వులు, పొద్దుతిరుగుడు, కంది రకాలు సాగుచేసుకుంటే ఉత్తమంగా ఉంటుంది. పంటలు సాగుచేయాలంటే ఆ ప్రాంతంలో నేల బాగా తడిసేలా వర్షం కురవాలని, 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయితేనే విత్తనాలు మొలకెత్తుతాయని, అంత వర్షం కురిస్తేనే పంటలు సాగుచేసుకోవాలి. అగస్టులో కురిస్తే వర్షాలకు ఎట్టిపరిస్థితుల్లో రైతులు వేరుశనగ, ఆముదం పంటలు సాగు చేయవద్దు, ఈ పంటలను అక్టోబర్ తర్వాతే సాగుచేసుకోవా

సంగీతమే శ్వాస..



● శాస్త్రీయ సంగీతంలో రాణిస్తున్న గద్వాల చంద్రశేఖర్

పాలమూరు: అమ్మచేతితో గోరుముద్దలు తింటూనే ఆమె పాడే పాటలను సంతోషంగా విన్న ఆయనకు శాస్త్రీయ సంగీతమంటే అమితమైన ఆసక్తి పెరిగింది. పాఠశాల విద్య పూర్తిచేసుకొని హైదరాబాద్‌లోని త్యాగరాజు సంగీత కళాశాలలో ఆరేళ్లపాటు చదువుకున్నాడు. తన శ్వాసనే సంగీతంగా చేసుకున్నాడు గద్వాల చంద్రశేఖర్. సంగీతంతో తనతోపాటు ఇతరులకు రుచి చూపించాలని ఉచితంగా సంగీత బోధన చేసేందుకు సంగీత పాఠశాలను స్థాపించాడు. మూడేళ్లపాటు ఎవరైన ఒక కళను నేర్చుకుంటే అబ్బుతుందంటున్నాడు. కళయే దేవుని రూపం అందుకే అమ్మనుంచి తనకు సంగీతం అబ్బిందని అంటున్నాడు. "శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగానరుసంపంగి" అని పెద్దలు చెప్పారు. చిన్న పిల్లలు, పశువులు కూడా సంగీతం అంటే ఇష్ట పడతాయని దాని అర్థం. దేవతల చేతుల్లో ... కృష్ణుడు మురళిని, సరస్వతిదేవి వీణను, నారదుడు తంబూరను వాయిస్తూ సంగీతం పాడతారు. కూలీలు వరినాట్లు వేసేటప్పుడు జానపదగేయాలు, పాటలు పాడుకుంటారు. మొక్కలు కూడా సంగీతం అంటే ఇష్టపడతాయనటానికి ఉదాహరణగా చెప్పారు. ఈ మధ్య పంటలకు సంగీతం వినిపించడం ద్వారా పంటలు బాగా పండుతాయని, సంగీతంతో అ నేక రోగాలు తగ్గించవచ్చని కూడా కనుగొన్నట్లు వివరించారు. సంగీతం సామవేదం నుండి పుట్టింది. లలిత కళలు మనసుకు హాయిని కలిగిస్తాయి. లలితకళల్లో ఒకటైన సంగీతమంటే ప్రతిఒక్కరికీ మరీమరీ ఇష్టం. కవిత్వం, శిల్పకళ, నృత్యం, చిత్రలేఖనం ఇలాంటి లలిత కళలన్నీ ఒక ఎత్తైతే, సంగీతం ఒక ఎత్తు. మిగిలిన కళలన్నింటి కన్నా సంగీతానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. అందుకే.. సంగీతం అన్ని కళల్లోకి గొప్ప కళ అని చెప్పారు. సంగీతంతో మనం దేవునికి దగ్గరకు కావచ్చు. త్యాగరాజు, అన్నమయ్య, రామదాసు వంటి వాగ్గేయకారులు ఎందరో సంగీతంలో మోక్షాన్ని పొందారు. సంగీతం ఎప్పుడు ఏర్పడిందో, ఎలా ఏర్పడిందో చెప్పడం కష్టం. ఇంద్రుడు బ్రహ్మను ఒక కళను సృష్టించమని అడిగాడని.. బ్రహ్మ సామవేదం నుంచి సంగీతాన్ని సృష్టించాడని బుద్ధిజీవులు చెప్పారు.

నేటి ఆధునికయుగంలో కూడా మనిషి జీవితం సంగీతంతో పెనవేసుకుపోయి ఉందనేది నిజం. పాడని మనిషంటూ ఎవరులేరు. కొందరు నచ్చిన పాటలను బాత్‌రూమ్, ఇతర చోట్లకూని రాగాలతో పాడుకుంటే... మరికొందరు మరో స్థాయిలో పాడతారు. అసలీ సంగీతమంటే ఏమిటో - స్వరాలేమిటో, రాగాలు, తాళాలు ఏమిటో అని ఎలా ఆవిర్భవించాయో తెలియని వాళ్ళు, తెలుసుకోవాలని కుతూహల పడేవాళ్లు కూడా సమానంగానే ఉన్నారు. సంగీతంపై ఆసక్తి ఉన్న వారికి తెలియజెప్పే మంచి సంగీత పరిజ్ఞానం ఉన్న గురువులు ఉండాలంతే.

ప్రొఫైల్

తల్లి దండ్రులు: ఇందిరమ్మ, సౌందరరావు.

జననం: 03.06.1958

స్థలం : గద్వాల పట్టణంలోని పెద్ద అగ్రహారం. ఊరిపేరే ఇంటిపేరుగా మారిపోయింది. 22.01.1988లో పెద్దలు కుదిర్చిన వివాహం.

పిల్లలు: భార్య ఉష, కుమారులు (సాయిగణేష్, షణ్ముఖసాయి) 18.06.2003లో అన్నమయ్య సంకీర్తనలు, వాణి, లలిత కళల సంగీత విద్యాలయాన్ని మహబూబ్‌నగర్‌లో స్థాపించారు. కర్నాటక శాస్త్రీయ గాత్ర సంగీతం, లలిత సంగీతం, అన్నమయ్యకీర్తనలు, పురందర దాసు కీర్తనలు, భక్తి సాహిత్యం, దేశభక్తి గీతాలు, మానవ విలువలను బోధిస్తుంటారు. చిన్న కుమారుడు షణ్ముఖసాయికి సంగీతంపై ఆసక్తి పెంచుకున్నాడు.

● **ప్రధాన ఘట్టాలు**

అన్నమయ్య పదార్చక బిరుదాంకితులు- 2012లో పల్లెర్ల రామ్మోహన్‌రావు నుంచి స్వీకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో 64సార్లు పాడారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని అన్ని దేవాలయాల్లో పాడారు. కచేరీలు కూడా నిర్వహిస్తారు. అన్నమయ్య సంకీర్తనలు **'మీ ముంగిట'** కార్యక్రమంలో ప్రతి శనివారం కోరిన కుటుంబం ఇంటికి వెళ్లి ఉ.7గం.లనుంచి ఏడు సంకీర్తనలు, ఒక దాస సాహిత్య కీర్తన, 108గోవింద నామాలు (పూర్తి ఉచితంగా)గానం చేస్తారు. అన్నమయ్య సంకీర్తనలు ఉచితంగా పాడుతున్న విషయం తెలుసుకున్న చాగంటి కోటేశ్వరరావు పిలుపించుకొని కాకినాడలో కచేరి ఇప్పించారు. 2015 తెలంగాణ సంబరాలలో భాగంగా ఎంపీ జితేందర్‌రెడ్డి నేతృత్వంలో ఢిల్లీలో రెండు గంటలపాటు చంద్రశేఖర్ బృందం కచేరి ఇచ్చింది. ప్రతి ఒక్కరికీ సంగీతం అందించాలి.

● **జీవిత ఆశయం**

జిల్లా కేంద్రంలో సంగీత కళాశాల స్థాపించి పదిమందికి ఉచితంగా సంగీతం నేర్పించాలనుంది. సంగీతం నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు ఉదయం, సాయంత్రం ఉచితంగా సంగీత శిక్షణ ఇవ్వాలనుంది. ప్రభుత్వం సహకారం అందిస్తే ఉచితంగా సంగీతసేవ చేస్తా..



జూన్ -6-2017 తిరుపతిలో నారాయణ వనం బ్రహ్మోత్సవాలలో సంకీర్తన చేస్తున్న చంద్రశేఖర్



చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న ఎస్.పి బాలసుబ్రమణ్యం



తన ఇంట్లో ఉచితంగా చిన్నారులకు సంగీతం నేర్పిస్తున్న చంద్రశేఖర్

కల్యాణ వేణుగోపాల స్వామిగా ..

ఆధ్యాత్మికం

చిన్నచింతకుంట: దేవరకద్ర నియోజకవర్గంలో ఎంతో మహిమాన్వితమైన పుణ్యక్షేత్రం. చిన్నచింతకుంట మండలంలోని అప్పంపల్లి గ్రామంలో కల్యాణ వేణుగోపాల స్వామిగా పూజలందుకుంటున్నారని ఆలయ పూజారి జోగిరాజు ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన ఆంధ్రజ్యోతితో ఆలయ విశిష్టతను వివరించారు. 200ల సంవత్సరాల కాలంలో దీన్ని నిర్మించడం జరిగినట్లు ఆయన తెలిపారు. స్వామి వారికి గతంలో ఇద్దరు పూజారులు పూజలు నిర్వహించే వారని, 20 ఏళ్లగా స్వామి వారి ఆలయంలో అర్చకునిగా పూజలు నిర్వహించారని తెలిపారు. ముఖ్యంగా స్వామి వారికి ధనుర్మాస పూజా కార్యక్రమల్లో భాగంగా డిసెంబర్ 16నుంచి జనవరి 16 వరకు దాదాపు 100 మంది చిన్న పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శ్రావణ మాసంలో ప్రతి రోజు నెల రోజుల పాటు స్వామి వారికి పల్లకి సేవ, ఊరేగింపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పౌర్ణమికి భక్తుల సహకారంతో దాదాపు 500ల మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కల్యాణ వేణుగోపాలునిగా ప్రసిద్ధి చెందిన ఆలయానికి చైత్రశుద్ధ ఏకాదశి ఉగాది తరువాత స్వామి వారికి శాంతి కల్యాణోత్సవం జరుపుతామని తెలిపారు. స్వామి వారికి నిత్యం అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో జరిగే వివాహాలు స్వామి వారి ఎదుటే జరిపిస్తారు. ప్రతి యేట కృష్ణాష్టమి పర్వదినం రోజు స్వామి వారికి ఉయ్యాల సేవ, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, పులిహోర, చింతకాయతో వండినవంటలు స్వామి వారికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే గ్రామంలో శివదీక్ష చేసే శివస్వాములు సైతం ఈ ఆలయంలో అత్యంత నియమ నిశ్చలతో 41 రోజుల దీక్షలు ఇక్కడే పూర్తి చేస్తారని ఇంత మహిమాన్వితమైన ఆలయంలో గ్రామస్థుల కోరికలు తీర్చే దేవుడుగా పేరుగాంచిందని తెలిపారు.



ఆలయంలో కొలువైన వేణుగోపాల స్వామి

కుల వృత్తులను ఆదుకోవాలి

● యాదయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



లీడర్ వాయిస్

కోయిలకొండ రూరల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తైనా తెలంగాణ ప్రాంతాల్లో కుల వృత్తుల వారిని ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ముదిరాజ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగోనోనిపల్లి యాదయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని కులవృత్తుల వారికి చోదోడు వాదోడుగా ఉంటానని చెప్పి, ఇప్పుడు కాలయాపన చేస్తూ కాలం వెల్లబుచ్చుకుంటోందని కాకతీయ మిషన్ పథకం ద్వారా ఉన్న చెరువులను పూడిక తీత తీసినప్పటి నుంచి చెరువుల్లో చుక్క నీరు లేక కంపచెట్లు పెరిగి పోయాయి. చేపలు పట్టి జీవనం పొందే ముదిరాజ్‌లు రోడ్డున పడే రోజులు వచ్చాయి. కోయిలకొండ మండలంలో ఆరు పెద్దచెరువులు ఉండగా 50కు పైగా చిన్న చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటివలన చేపలు పెంచుకుంటూ ప్రతి నిత్యం జీవనం కొనసాగించే వారు ఉన్నారని సకాలంలో వర్షాలు కురవక వలసలు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. కోయిల్‌సాగర్ బ్యాక్ వాటర్ ద్వారా అయిన మండలంలో ఉన్న చెరువులకు నీరు తరలిస్తే రైతులు వ్యవసాయం చేసుకుంటారు. ముదిరాజ్‌లు చేపల పెంపొందించుకోవడానికి వీలుంటుందన్నారు. అదేవిధంగా గొండ్యాల వాగు నుంచి నీరుతరలిస్తే గొలుసు కట్ట చెరువుల్లో పుష్కలంగా నీరు చేరుతుందన్నారు. మండల ప్రజా ప్రతినిధులు స్పందించి కుల వృత్తుల వారిపై దృష్టి చూపించాలన్నారు.

రాష్ట్ర ప్రోత్సాహక అవార్డుకు జయమ్మ



గండీడ్: రాష్ట్ర ఉద్యోగుల ప్రోత్సాహక(ఉత్తమ) అవార్డుకు మండల పరిధిలోని మహ్మదాబాద్ పీహెచ్ సీలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న జయమ్మ ఎంపికైంది. త్వరలో మంత్రులు, అధికారుల చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు. ఆమె ఎంపికపట్ల సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.

కడుపునొప్పికి తాళలేక..

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మహబూబ్‌నగర్ క్రైం: మహబూబ్‌నగర్ సమీపంలోని అప్పన్నపల్లికి చెందిన శంకర్(38) కడుపునొప్పి తాళలేక శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శంకర్ భార్య లలిత కథనం ప్రకారం శంకర్ కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. లలిత తన మేనమామ కూతురు వివాహం ఉన్నందున ఈనెల 9న మక్తల్ వెళ్లింది. కడుపు నొప్పి తాళలేక ఉరేసుకున్నాడని పేర్కొంది. శనివారం తెల్లవారు జామున పొరుగింటివాళ్లు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెళ్లి చూశారు. లలిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై గడ్డం కాశి తెలిపారు.

నిధుల దుర్వినియోగానికి చెక్

● వైద్య ఆరోగ్య శాఖలో పీఎఫ్ఎంఎస్ విధానం అమలు ● ఆన్ లైన్ లోనే అన్ని రకాల చెల్లింపులు ● చెక్కులకిక చెల్లుచీటి



జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో నిధుల దుర్వినియోగానికి ఇక చెక్ పడనుంది. వివిధ పథకాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం ఓ కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. పీఎఫ్ఎంఎస్(పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) అనే ఈ విధానం ద్వారా లబ్ధిదారులకుగానీ, అభివృద్ధి పనులకుగానీ ఇచ్చే ప్రతి పైసా ఆన్ లైన్ లోనే చెల్లించేలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అమలు చేస్తున్న దీని ద్వారా చెక్కులకు ఇక చెల్లుచీటి పడింది.

- మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం)

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం): పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(పీఎఫ్ఎంఎస్)ను మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ సెంట్రల్ గవర్నమెంట్ 2012లో అమల్లోకి తెచ్చింది. ఆయా రాష్ట్రాల వారిగా ఇది అమలు చేస్తుండగా, మన తెలంగాణలో గతేడాది నుంచి అమల్లోకి వచ్చింది. దీనిని అన్ని జిల్లాలకు విస్తరింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రభుత్వ శాఖల సిబ్బందికి శిక్షణ ఇచ్చింది. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పూర్తిస్థాయిలో అమలవుతోంది. ఈ విధానం ప్రకారం జాతీయ ఆరోగ్య మిషన్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి విడుదల చేసే నిధుల లావాదేవీలన్నీ ఆన్ లైన్ లోనే జరుగుతాయి. దీనిపై ఉమ్మడి జిల్లాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా, జిల్లా ఆస్పత్రులలోని సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఇన్‌చార్జి అకౌంటెంట్లకు నాలుగు సార్లు శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్లుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని ఎన్ హెచ్ ఎం సిబ్బంది శిక్షణ ఇస్తున్నారు. వాళ్లే ఈ విధానానికి వెన్నెముకలా వగపాస్ బుక్ జిరాక్స్ తీసుకుంటారు. ఆ వివరాలను పీఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. అవి సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు వెళ్తాయి. అక్కడి నుంచి బ్యాంకులకు సమాచారం చేరడంతో లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి. ఈ విధానం అంతా ఆన్ లైన్ లోనే జరుగుతుంది. దీని ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏయే జిల్లాలో ఏయే పథకానికి సంబంధించిన నిధులు ఉన్నాయి? ఎంత ఖర్చు చేశారు? ఎలా ఖర్చు చేశారనే వివరాలు అక్కడి నుంచే తెలుసుకో వచ్చు. అంతేకాకుండా ప్రతి ఏడాది ఆడిట్ కూడా చాలా సులువుగా అయ్యేందుకు అవకాశం ఉంటుంది.

ఆన్ లైన్ లోనే చెల్లింపులు

జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ పథకాలకు సంబంధించి విడుదల చేసే నిధుల లావాదేవీలన్నీ పీఎఫ్ఎంఎస్ ద్వారానే జరుగుతాయి. ఆయా పీహెచ్ సీలు, కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో పథకాలకు సంబంధించి లబ్ధిదారులకుగానీ, వివిధ అభివృద్ధి పనులకు గానీ నిధులు విడుదల చేయాలంటే ఈ విధానం ద్వారానే చేయాల్సి ఉంటుంది. ఎవరికైతే నిధులు ఇస్తారో వారి ఆధార్ కార్డు నంబర్, బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్స్ తీసుకొని ఆ వివరాలను పీఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. అప్‌లోడ్ అయిన వెంటనే ఒక ఓచర్ వస్తుంది. దానిపై సంబంధిత అధికారి సంతకం చేసి బ్యాంకులో ఇవ్వాలి. బ్యాంకు అధికారులు లబ్ధిదారుల ఖాతాల్లోనే నేరుగా డబ్బులు జమచేస్తారు. ప్రతి చెల్లింపులను ఢిల్లీలోని మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షిస్తుంది. జేఎస్‌వై, జేఎస్‌కే, అమ్మఒడి, ఆశాలకు ఇచ్చే ప్రోత్సాహకాల వంటి ప్రతి పథకానికి నిధులు ఇవ్వడం, తీసుకోవడం కూడా ఈ విధానం ద్వారానే జరుగుతాయి. ఇదివరకు చెక్కులు రాసి ఇచ్చేవారు. ఎంతమంది ఉంటే అంతమందికి చెక్కులు రాసేవారు. కానీ ఈ విధానం ద్వారా చెల్లింపులు చాలా సులువు అవుతుంది. చెక్కుల విధానానికి చెక్ పడింది.

నిధుల వినియోగంలో పారదర్శకత



ఈ విధానం ద్వారా పథకాల నిధుల వినియోగంలో పారదర్శకత ఉంటుంది. ఏయే నిధులు ఎలా ఖర్చు చేశారు? ఇంకా ఎన్ని ఉన్నాయి? ఎప్పైనా అవసరమా? అనే ప్రతి అంశం ఈ విధానం ద్వారా తెలుస్తుంది. ఢిల్లీలోని మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వాళ్లు పర్యవేక్షణ చేస్తారు. ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అన్నీ అప్‌డేట్ అవుతుంటాయి. గతంలో వచ్చిన నిధులు ఖర్చు చేయకుండానే ఖర్చు చేసినట్లు రికార్డుల్లో చూపించి బిల్లులు ఇవ్వకపోవడం, పనులు చేయకుండానే చేసినట్లు చూపించి నిధులు దుర్వినియోగం చేయడం జరుగుతుండేది. ఈ అక్రమాలకు ఇక చెక్ పడింది. నిధులు పక్కదారి పట్టేందుకు అవకాశం కూడా లేకుండా పోయింది. లబ్ధిదారులకు రూ.100 ఇవ్వాలన్నా ఆధార్కార్డు, బ్యాంకు అకౌంట్ ఇవ్వాల్సిందే. దాంతో డబ్బులను నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తారు.

ఘనంగా ఎర్రసత్యం వర్ధంతి

● నివాళులు అర్పించిన అభిమానులు



నివాళులు అర్పిస్తున్న ఎర్ర శేఖర్

మహబూబ్‌నగర్ టౌన్: జడ్చర్ల దివంగత ఎమ్మెల్యే ఎర్రసత్యం 22వ వర్ధంతి వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో, పలు ప్రాంతాల్లోని చౌరస్తాల్లో అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పట్టణంలోని స్థానిక ఎర్రసత్యం చౌరస్తాలోని విగ్రహానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, ఎర్ర సత్యం సోదరుడు ఎర్రశేఖర్(ఎం.చంద్రశేఖర్) పూల మాల వేసి నివాళులు అర్పించారు. అభిమానులు ఎర్రసత్యం అమర్‌హై అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎర్ర శేఖర్ మాట్లాడుతూ ఎర్ర సత్యం పేదల పెన్నిధి అని అన్నారు. మృతి చెంది 22 సంవత్సరాలు అవుతున్నా అభిమానుల ఆదరణ కొండంతగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా జడ్చర్లను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఆయన చనిపోయిన తర్వాత జన్మించిన వారూ జ్ఞాపికి చేసుకోవడం విశేషమన్నారు. స్థానిక ఏనుగొండ అనాథ ఆశ్రమంలో పేద పిల్లలకు ఎర్రశేఖర్, ఎర్రసత్యం అభిమానులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంగాపూర్ నాగేశ్వర్‌రెడ్డి, జయశ్రీ, ఎన్ పీ వెంకటేష్, వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్, గండీడ్ మాజీ ఎంపీపీ లక్ష్మయ్య, ఎర్రసత్యం అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ నివాళులు

పట్టణంలోని ఎర్ర సత్యం విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదలకు విశేషమైన సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

కోయిలకొండ రూరల్: శ్రావణ శనివారం కావడంతో మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీరామకొండ వద్ద ఉన్న అతిపురాతమైన ఆంజనేయస్వామికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచX బి.క్రిష్ణయ్య, సాంబశివుడు, శేఖర్, రవి, జగనX , వెంకట్‌నారాయణ, లక్ష్మినారాయణగౌడ్, వడెన్న, విక్రమ్, వాసు, వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

'విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కోసం కృషి చేద్దాం'

హన్వాడ: మండలంలోని పేదల సమస్యలు పరిష్కరించి వారి అభివృద్ధి కోసం కృషి చేద్దామని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ వడ్ల శేఖర్ పిలుపునిచ్చారు. శనివారం హన్వాడలో నిర్వహించిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ కుల వృత్తులపైనే ఆధారపడ్డ విశ్వబ్రాహ్మణుల కోసం అందించే సబ్సీడి పథకాలను మొదట పేదలకందిచే విధంగా ప్రణాళికను చేసుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాఘవచారి, దాసు, శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శ్రీహరి, గౌరవ అధ్యక్షులు ఆనంద చారితోపాటు ప్రకాష్, జగదీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ మాస పూజలు

హన్వాడ: మండలంలో శ్రావణమాస మూడవ వారం సందర్భంగా శనివారం మండలంలో శ్రావణ మాస పండుగ చేసుకున్నారు. ఇబ్రహీంబాద్‌లోని గంగర్లపాడ్ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు వ్రతాలు చేశారు. ఉపవాసాలతో, తీపీ వంటలతో పండుగను చేసుకున్నారు.

మంత్రిని కలిసిన టీఆర్ఎస్ గండీడ్ నాయకులు



మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిసిన టీఆర్ఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి

గండీడ్: గండీడ్ మండలానికి చెందిన విద్యుతX ఏడీ, డీఈ కార్యాలయాలను నారాయణపేట నుంచి మహబూబ్‌నగర్‌కు మార్చాలని శనివారం టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డిని ఆధ్వర్యంలో గండీడ్ మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో విద్యుతX శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిశారు. ఏడీ, డీఈ కార్యాలయాలు మహబూబ్‌నగర్‌కు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే విద్యుతX ఎస్‌ఏ రఘునాథ్‌రెడ్డికి ఫోనX లో సూచించారు. దీంతో వెంటనే ఏర్పాటు చేసేలా కృషిచేస్తామని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడితే రణరంగమే

● ఢిల్లీలో మాలమహానాడు ధర్నా



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పార్లమెంట్ వైపు వెళ్లే ప్రయత్నం చేస్తున్న మాలమహానాడు నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడితే రణరంగమేనని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహ అన్నారు. శనివారం జిల్లాలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాలు రెండవ రోజు కొనసాగించారు. అక్కడ భారీ గేట్లను తొలటించి పార్లమెంట్ వైపు దూసుకెళ్లి ప్రయత్నాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు చెన్నకేశవులు, లక్ష్మయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మహర్దశ



● మొదలైన వేపూర్ రోడ్డు పనులు

● త్వరలో తాండూర్ మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు

తాండూర్‌మహబూబ్‌నగర్ ప్రధాన రహదారి

హన్వాడ: మండల రోడ్లకు మహర్దశ వచ్చింది. ఇప్పటికే ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేశారు. హన్వాడ నుంచి వేపూర్, కొత్లాబాద్ డబుల్ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రూ.20.5 కోట్లతో వేపూర్‌డబుల్ రోడ్డుకు మంజూరు కాగా అందులో 50 శాతం పనులు పూర్తి అయినట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. ఒకటి రెండు గ్రామాలకు మినహా అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు వేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పనులుపూర్తి స్థాయిలో జరిగాయి. మరోపక్క తండూర్ - పాలమూరు ప్రధాన రహదారి త్వరలో నాలుగు లైన్ల రోడ్డుగా మారబోతుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక ఇచ్చిందని సంబంధిత అధికారులు తెలిపారు. జాతీయ రహదారిగా ఈ రోడ్డును మార్చేందుకు సర్వేలు కూడా పూర్తిచేసినట్లు అధికారులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే పనులు కూడా ప్రారంభమయ్యే అవకాశముంది. మూడుగ్రామాల్లో రోడ్డు విస్తర్ణం జరిగితే ఇండ్లు పోయే పరిస్థితి ఉంది. సల్లోనిపల్లి మునిమోక్షం, మదారం, ఇబ్రహీంబాద్‌తో పాటు మరికొన్ని గ్రామాలకు పంచాయతీ నిధులు రూ. 10 కోట్లతో బీటీ రోడ్లు ఈ మూడేళ్లలో వేశారు. ప్రస్తుతం వేపూర్‌రోడ్లు ఆర్‌ఆండ్‌బీ నిధులతో పనులు జరుగుతున్నాయి. బీటీరోడ్డు నిర్మాణం రోడ్ల వెడల్పు పనులు జరగడం పట్ల ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వ్యాపారం పెరుగుతుంది

తండూర్, పాలమూరు రోడ్లు నాలుగు లైన్లగా మారితో ఇక్కడ వ్యాపారం పెరుగుతుంది. భూముకకలు విలువ పెరుగుతంది. అప్పుడు మండలం అభివృద్ధి చెందుతుంది.



-హరిశ్చందర్, మునిమోక్షం

ఎమ్మెల్యే కృషితోనే



టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే మండల అభివృద్ధికి కోసం ఎంతో కృషి చేసి బీటీ రోడ్డు వేయించారు. వేపూర్, హన్వాడ రోడ్డుకు రూ.20 కోట్ల నిదులు మంజూరు చేయించారు. ఆ రోడ్డు ఇప్పటికే సగం పూర్తి అయింది. అక్కడి గ్రామాల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

- యాదయ్య ఇబ్రహీంబాద్

జీవనోపాధి పెరుగుతుంది

రోడ్ల వెడల్పుతో గ్రామాల ప్రజలకు జీవనోపాధి పెరుగుతుంది. ప్రయాణాలు సులువుగా జరుగుతాయి. ఎమ్మెల్యే కృషి వల్ల కంకర రోడ్లు ఉన్న గ్రామాన్నింటికి బీటీ రోడ్లు వేశారు. ప్రభుత్వం తెలంగాణ సాధించేందుకు చెప్పటిన అభివృద్ధిలో భాగంగా అన్ని గ్రామాలకు, తండాలకు బీటీరోడ్డు వేస్తుంది. తండూర్-పాలమూరు రోడ్లు నాలుగు లైన్లుగా మారితే మండలం మరింత అభివృద్ధి చెందుతుంది.



- కొండ లక్ష్మయ్య హన్వాడ

ఎర్రసత్యంకు ఘన నివాళి



హన్వాడలో నివాళ్లర్పిస్తున్ననాయకులు, అభిమానులు

హన్వాడ: దివంగత జడ్చర్ల ఎమ్మెల్యే ఎర్రతస్యం 22వ వర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం హన్వాడలో గ్రామ పంచాయతీ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మండలానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహానాయకుడు అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వెంకన్న, మైనార్టీ అధ్యక్షులు కాశీం, యువత అధ్యక్షుడు కలీం, నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, మల్లయ్య, ఆయన అభిమానులు బాల్‌రాజ్, అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలాగే తిర్మలగిరిలో ఎర్ర సత్యం వర్ధంతిని నిర్వహించారు. సర్పంచX బాలకిష్టయ్య, సంఘం అధ్యక్షులు నారాయణతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొని ఆయనకు నివాళ్లు అర్పించారు. మండలానికి ఉన్న కొన్ని రోజులు ఎంతో సేవ చేశారని గుర్తు చేసుకున్నారు.

సత్యమన్న సేవలు మరువలేనివి: కేశవులు



ఎర్రసత్యం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న ఫతేపూర్ టీడీపీ సభ్యులు

మహబూబ్‌నగర్ రూరల్: మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సత్యమన్న సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ మండల ప్రచార కర్యకర్త కేశవులు అన్నారు. శనివారం ఎర్ర సత్యం 22వ వర్ధంతి సందర్భంగా ఫత్తేపూర్ గ్రామంలో ఎర్ర సత్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరులో ఎర్ర సత్యం తర్వాత అంతటి రాజకీయ నేత ఇప్పటి వరకు ఎవ్వరు రాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యులు వెంకట్‌స్వామి సాయిబాబా, శ్రీనివాసులు,, నర్సింహులు, చెన్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో విద్యార్థి మృతి

కోయిలకొండ రూరల్: పాము కాటుకు ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని వింజమూర్ గ్రామ పంచాయతీలోని నక్కలోనికుంట తాండాలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. తండాకు చెందిన ముకుంద నాయక్ ముగ్గురు కుమారులున్నారు. వీరిలో చిన్నవాడైన సోను(15) గ్రామంలోని జిల్లా పరిషతX హైస్కూల్ 9వ తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగా స్కూల్‌కి వెళ్లి వచ్చి కుటుంబ సభ్యులతో నిద్రిస్తుండగా అర్ధరాత్రి పాము ఇంట్లోనే సోనుని కాటు వేసింది. చికిత్స నిర్వహిస్తుండగానే ఆ విద్యార్థి మృతి చెందాడు. శనివారం తండాలో సోను అంత్యక్రియలు జరిగాయి. వింజమూర్ గ్రామ మాజీ సర్పంచX డి. రాజు నాయక్, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుతX శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుతX ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్‌అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

సినిమాగ్రేడ్

వెంకటరమణ: లై
దేవి : జయ జానకి నాయక
రాఘవేంద్ర : నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస : ఫిదా

జడ్చర్ల ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న మైనొద్దీన్



జడ్చర్ల: జడ్చర్ల ఎస్సైగా మైనొద్దీన్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మైనొద్దీన్‌ను రెండురోజుల క్రితం పోలీసుశాఖలో చేపట్టిన బదిలీలలో జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకారమందించాలని కోరారు.

ఎర్రసత్యం ఆశయాలు నెరవేరుద్దాం

- మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్
- టీడీపీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

నవాబ్‌పేట: దివంగత ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొండాపూర్ చౌరస్తాలో ఎర్ర సత్యం విగ్రహానికి ఆయన పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర సత్యం ఆశయాలు కొనసాగించేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇందిరాదేవి, సర్పంచ్ వీరప్ప, శ్రీనివాస్, రాజు, మాజీ సర్పంచ్ యాదయ్య, పార్టీ అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, కృష్ణారెడ్డి, సత్యానారాయణగౌడ్, బుచ్చిరెడ్డి, గిరి, తిరుపతయ్య, వెంకటయ్య, సత్యం, మల్లేష్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

జడ్చర్లలో : పట్టణంలోని పాతబజారులోని ఎర్రసత్యం మెమోరియల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎర్రసత్యం చిత్రపటానికి టీటీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాబీస్ట్రీట్‌లో, సిగ్నల్‌గడ్డలోని ఎర్ర సత్యం బస్టాండుప్రాంగణంలో, జడ్చర్లలోని గాంధీ విగ్రహం వద్ద ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కరాటేశ్రీను, మాచారంచారి, మోపతయ్య, మనోహర్, కాట్రే



జడ్చర్లలో ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎర్రశేఖర్, టీడీపీ నాయకులు



నవాబ్‌పేటలో నివాళ్లు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, జడ్పీటీసీ ఇందిరాదేవి

పల్లిలక్ష్మయ్య, వెంకటరమణ, మురళీ, పర్వవేది, జగదీశ్‌సాంక్ల, సునీల్, ద్వారక, నిజాం, పవన్, శేఖర్, పారూఖ్, ఫరీదాబేగం, టీడీపీ నాయకులు, ఎర్రసత్యం అభిమానులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 22వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పలువురు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఎర్రసత్యం సేవలను కొనియాడారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కృష్ణగౌడ్, నాయకులు సిరాజ్, రవి, యాదయ్య, రమేష్, రాఘవేందర్‌గౌడ్, మలేష్, శేఖర్, శ్రీను తదితరులున్నారు.

రాజాపూర్‌లో : మండల కేంద్రంలో స్థానిక టీడీపీ నాయకులు, ఎర్రసత్యం అభిమానులు ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు, ఉప సర్పంచ్ రామకృష్ణ, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచ్ జీవన్ రెడ్డి, మిల్క్‌నర్సింహ్మా, డబ్ల్యూ.రాజు, సూరి, ప్రశాంత్ , కృష్ణయ్య, బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలానగర్‌లో : మండల కేంద్రంలో టీడీపీ నాయకులు ఎర్రసత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రాములుగౌడ్, యాదగిరిగౌడ్, శ్రీనివాసరావు, జీవన్ రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, సాటినర్సింహులు, పెంట్యానాయక్, సురేష్‌గౌడ్, మధు, ఎర్రసత్యం అభిమానులు పాల్గొన్నారు.



రుద్రారంలో బోరుబావి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మికృష్ణగౌడ్

రుద్రారం అభివృద్ధికి కృషి

- సర్పంచ్ లక్ష్మికృష్ణగౌడ్

నవాబ్‌పేట: మండలంలోని రుద్రారం గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆ గ్రామ సర్పంచ్ లక్ష్మికృష్ణగౌడ్ అన్నారు. శనివారం గ్రామంలో ప్రజల దాహం తీర్చేందుకు గాను నూతనంగా బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురియక పోవడంతో గ్రామంలో తాగునీటి కొరత ఏర్పడిందని, దానిని అధిగమించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కృష్ణగౌడ్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలి

- దారుల్‌ఉలుమ్ జిల్లా స్థాయి సమావేశంలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి

జడ్చర్ల: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను విధిగా వేయించాలని అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి సూచించారు. కావేరమ్మపేటలోని దారుల్‌ఉలుమ్‌లో జిల్లా స్థాయి మదరసా నిర్వాహకులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన వ్యాధి నివారణ టీకాల గురించి వివరించారు. కార్యక్రమాన్ని ఈనెల 17 నుంచి వచ్చేనెల 25 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విష్ణు, హజ్రమీ, ఖుద్దూస్, షకుర్, ఇబ్రహీం, ఖాజా, జాన్‌పాష, జనతరూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

చౌటగడ్డతండాను పంచాయతీగా ఏర్పాటు చేయాలి

- మంత్రికి తండావాసుల వినతి

జడ్చర్ల: మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చౌటగడ్డతండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలంటూ తండావాసులు శనివారం మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందించారు. హైదరాబాద్‌లోని మంత్రి గృహంలో కలుసుకుని, తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్న పక్షంలో చౌటగడ్డతండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని వారు కోరారు.

ఉరేసుకుని కిరాణ వ్యాపారి ఆత్మహత్య

బాలానగర్: ఆర్థిక ఇబ్బందులతో కిరాణ వ్యాపారి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం బాలానగర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన పి.వెంకటేశ్ (46) ఆర్థిక ఇబ్బందులతో కొన్నినెలలుగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఆందోళన చెందిన అతను శనివారం తెల్లవారుజామున తన ఇంటి సమీపంలో గల చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంకటేశ్ భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి తెలిపారు.

• ఇంటర్వ్యూ

శాంతిభద్రతలకు అందరూ సహకరించాలి

- ఎస్సై ప్రవీణ్‌కుమార్



నవాబ్‌పేట : మండలంలో శాంతిభద్రతలకు అందరు సహకరించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ శనివారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

మండలంలో వినాయక ఉత్సవాలకు ఎలా సన్నద్ధమవుతున్నారు.?

అన్ని గ్రామాల్లో వినాయక మండపాల నిర్వాహకులతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. గ్రామాల్లో శాంతి కమిటీలు వేసి శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా చూస్తాం. ప్రజలందరు సహకరించాలి.

గ్రామ పోలీసుతో క్రైం రేట్ తగ్గినట్లుంది?

అవును భారీగానే తగ్గింది. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో గ్రామ పోలీస్ ఏర్పాటు చేయడం వల్ల సత్ఫలితాలు ఇస్తున్నాయి. దీనికి కారణం మండల ప్రజలే. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరిగినా ప్రజలు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇది మంచి పరిణామం. మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడుతాం.

హరితహారంలో భాగస్వామ్యం అవుతున్నారా.?

ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమం ఇది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో పోలీస్‌శాఖ ద్వారా హరితహారంలో మొక్కలు నాటాం. ప్రత్యేకంగా పోలీస్‌స్టేషన్ తో పాటు, యన్మనగండ్ల, చాకలిపల్లి, తదితర గ్రామాల్లో మొక్కలు నాటారు. అందరు మొక్కలు నాటడంతో పాటు, పెంచేందుకు కృషి చేయాలి.

అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.?

చట్ట విరుద్ధంగా ఎవరైనా ఎప్పుడైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. ఇదే విషయంపై అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాం. ముఖ్యంగా కారూర్, ఇప్పటూర్, లోకిరేవు, చాకలిపల్లి గ్రామాల్లో గస్తీ నిర్వహించి ఇసుక ఫిల్టర్లను ధ్వంసం చేశాం. ఎక్కడైనా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చు.

'నిరసన తెలిపితే.. దాడులు చేస్తారా.?'

జడ్చర్ల: నిరసన తెలిపితే దాడులు చేస్తారా? అని టీఎస్ విద్యార్థి జేఏసీ నాయకుడు హరిబాబు శనివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అమరవీరుల స్ఫూర్తియాత్ర 4వ దశలో భాగంగా కామారెడ్డిలో పర్యటిస్తున్న టీఎస్‌జేఏసీ చైర్మన్ కోదండరామ్ అరెస్టుకు నిరసనగా ఓయూ జేఏసీ, విద్యార్థి జేఏసీ నాయకులు హైదరాబాద్‌లోని తార్నాకలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం దాడులు చేయడంపై ఆయన మండిపడ్డారు.

పాల ఉత్పత్తి రైతులకు క్యాన్ల పంపిణీ

నవాబ్‌పేట: మండలంలోని మరికల్ గ్రామంలో హెరిటేజ్ రైతు సంక్షేమ నిధి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా పాల క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ హెరిటేడ్ ద్వారా రైతులకు రూ.2లక్షల ప్రమాద భీమాతో పాటు, పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, హెరిటేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

'పరిశ్రమల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడండి'

రాజాపూర్: పరిశ్రమల నుంచి ప్రజల ప్రాణా లను కాపాడాలని జానంపల్లి అనిరుధ్‌రెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. రంగారెడ్డి గ్రామ శివారులో ఉన్న స్పంజ్ ఐరన్ పరిశ్రమ నుంచి విచ్చలవిడిగా వెలువడుతున్న కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



జడ్చర్ల మండల పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న పద్మజారెడ్డి

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి
- జడ్చర్లలో పార్టీ మండల కార్యవర్గ సమావేశం

జడ్చర్ల: ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రేమ్‌రంగగార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొని, మాట్లాడారు. గ్రామాల్లో బీజేపీ పటిష్ఠత కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే దిశగా ఇప్పటినుంచే అడుగులు ముందుకు వేద్దామన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం స్టడీ సర్కిల్ చైర్మన్ పాలాదిరాంమోహన్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, విఠాల శ్రీనివాసులు, సామలనర్సిములు, ప్రభాకర్, శ్రీనునాయక్, రమేశ్‌జీ, శంకర్‌నాయక్, తిరుపతి, నవీన్, బాబు, రాజు, రాము, నరేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేటకు చేరిన సేవాలాల్ రథయాత్ర

నవాబ్‌పేట: గిరిజన ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ చైతన్య యాత్ర శనివారం మండలంలోని ఆర్సీపూర్ తండా, గుబ్బడికుచ్చతండా, కాకర్జాల్‌తండా తదితర గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకుడు చందర్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజు, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

'ఆలయ అభివృద్ధికి కృషి'

నవాబ్‌పేట: మండలంలోని పేరుమల్ల ఆంజనేయస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆ గ్రామంలోని ఉత్సవాలను స్థానిక సర్పంచ్ ఆంజనేయులుతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో కాకర్జాల్ సర్పంచ్ అబ్దుల్‌అలీ, ఉప సర్పంచ్ హరి తదితరులు ఉన్నారు.

ఏబీవీపీ నగర కార్యదర్శిగా నరేశ్‌తేజ

జడ్చర్ల: ఏబీవీపీ జడ్చర్ల నగర కార్యదర్శిగా నరేశ్ తేజను నియమించారు. పట్టణంలోని రాజస్థాన్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 11న నిర్వహించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సైద్దాంతిక శిక్షణ తరగతులలో నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. అందులో నగర కార్యదర్శిగా నరేశ్‌తేజను నియమించి, నియామకపత్రాన్ని అందించారు. ఏబీవీపీ నాయకులు శ్రీనాథ్, సుదర్శన్, ప్రవీణ్, ఆంజనేయులు, శ్రీకాంత్, శివ, కృష్ణారెడ్డి తదితరులు నరేశ్ తేజను అభినందించారు.

దేవరకద్ర ఎస్సైగా అశోక్‌కుమార్

దేవరకద్ర: దేవరకద్ర ఎస్సైగా అశోక్‌కుమార్ శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన వినయ్‌కుమార్‌రెడ్డి ట్రాన్స్‌కో ఎస్సైగా హైదరా బాద్‌కు బదిలీపై వెళ్లారు. అశోక్‌కుమార్ గతంలో ముసాపేటలో ఎస్సైగా విధులు నిర్వహించారు.

కోయిల్‌సాగర్ నీటి మట్టం 18 అడుగులు

దేవరకద్ర: జిల్లాలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం శనివారం సాయంత్రానికి 18అడుగుల వద్ద ఉన్నట్లు ప్రాజెక్టు పర్యవేక్షకుడు లక్ష్మయ్య తెలిపారు. జూరాల నుంచి అదనపు జలాలు వచ్చి చేరయడంతో క్రమంగా నీటి మట్టం పెరుగుతుందన్నారు.

భక్తులతో కిటకిటలాడిన మన్నెంకొండ

దేవరకద్ర: పాలమూరు జిల్లాలో పేదల తిరుపతిగా విరజిల్లుతున్న మన్నెంకొండ శనివారం దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు దేవస్థానం ఆవరణంలోని కోనేరులో స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకొని మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో తయారు చేసిన పిండి వంటలు, దాసంగాలను స్వామి వారికి సమర్పించి మొక్కలు తీర్చుకొని ఉపవాస దీక్షలను విరమించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను కల్పించినట్లు ఈఓ వెంకటాచారి తెలిపారు.

కురుమూర్తి సన్నిదిలో మహబూబ్‌నగర్ డీఆర్ఓ



ఆలయ మర్యాదలతో డీఆర్ఓను సత్కరిస్తున్నఅర్చకులు

చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి వెంకటేశ్వరస్వామి క్షేత్రాన్ని శనివారం మహబూబ్‌నగర్ డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆయన దర్శించుకున్న అనంతరం శాలువాతో సత్కరించారు. అనంతరం ఉద్దాల మండపానికి వెళ్లి అక్కడ స్వామి వారి ఉద్దాల పాదాలను తాకి తరించారు.

ఘనంగా ఎర్రసత్యం వర్ధంతి

భూత్పూర్: జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రసత్యం 22వ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో ఎర్రసత్యం అభిమానులు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఎర్రసత్యం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువత, సత్యమన్న అభిమానులు, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు నారాయణరెడ్డి, సత్యనారాయణ, బిక్యానాయక్, రాజు, జక్కిరెడ్డి, వివేకానంద విద్యాలయ కరస్పాండెంట్ నర్సింహులు, బీజేపీ మండలాధ్యక్షుడు నర్సింహులు, ముదిరాజ్ యువజన సంఘం నాయకులు పి. మల్లేష్, ఎర్రబాలప్ప, అచ్చన్న, మల్లేష్, వెంకటేష్, భీంరాజ్ పాల్గొన్నారు.

'చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా టీకా వేయించాలి'

భూత్పూర్: చిన్నారులకు తప్పని సరి రుబెల్లా (తట్టు) వ్యాక్సిన్ ను వేయించాలని పీహెచ్ ఓ రామయ్య విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న సాహితీ కాన్సెప్ట్ పాఠశాలలో విజిల్స్, రెబెల్లా టీకా మందుపై తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, హెల్త్‌అసిస్టెంట్‌శ్రీనివాసులు, ఫార్మసిస్టు యాదయ్య, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

ఆటో కారు ఢీకొని నలుగురికి గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం



తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్

భూత్పూర్: 44వ జాతీయ రహదారిపై యూటర్న్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న ఆటో, కారు ఢీ కొన్న సంఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం సాయంత్రం 8 గంటల సమయంలో చోటు చేసుకుంది. ప్రత్యేక్ష సాక్షుల వివరాల ప్రకారం... టీఎస్ 06 యూబీ 7268 నంబర్‌గల ఆటో మహబూబ్‌నగర్‌లోని హన్మాన్ పుర్‌కు చెందిన అనీల్‌కుమార్ అనే ఆటో డ్రైవర్ పోతులమడుగు నుంచి కల్లు ప్యాకెట్లు తరలిస్తుండగా పోతులమడుగు గ్రామ స్టేజీ వద్ద జాతీయ రహదారిపై యూటర్న్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి బెంగుళూర్‌కు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ అనీల్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇదే ఆటోలో ప్రయాణిస్తున్న రాఘవేందర్‌కు తీవ్రగాయాల పాలై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. గోపన్నపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం, శివలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు.

భద్రతకు తూట్లు

- కంచెకు కన్నం చేసి రోడ్డు దాటుతున్న ప్రజలు
- పొంచి ఉన్న ప్రమాదాలు
- సరిచేయని ఎల్అండ్‌టీ అధికారులు



కంచెను తొలగించిన చోట రోడ్డు దాటుతున్న దృశ్యం

ముసాపేట: ప్రమాదాలకు నిలయంగా మారిన జానంపేటలో వాటి నివారణ కోసం ఏర్పాటు చేసిన ఇనుప కంచెను గ్రామస్థులు రెండు చోట్ల తొలగించారు. దీంతో వేలాది రూపాయలు వెచ్చించి ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన కంచెను కొంత మంది తూట్లు పోడిచారు.

44వ జాతీయ రహదారికి ఆనుకొనే జానంపేట గ్రామం ఉంది. సంవత్సరం క్రితం వరకు గ్రామం వద్ద ప్రమాదాలు అధికంగా జరిగేవి. రోడ్డుకు అటు ఇటు కిలోమీటరు పొడవున గ్రామం ఉండడంతో గ్రామస్థులు, వారి బంధువులు ఎక్కపడితే అక్కడ రోడ్డు దాటేవారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు చోటు చేసుకునేవి. గ్రామంలో అండర్ పాసింగ్ బ్రిడ్జి ఉన్నా అది ఊరికి ఓ వైపు ఉండడంతో దాన్ని ఎక్కువగా వినియోగించే వారు కాదు. రెండేళ్ల క్రితం ప్రమాదంలో వ్యక్తి మరిణిస్తే రోడ్డును గ్రామస్థులు దిగ్బంధించారు. దీంతో గ్రామం వద్ద ప్రమాదాల నివారణకు కొత్త అండర్ పాసింగ్ నిర్మించాలనే ప్రతిపాదన పంపారు. అధికారులు బ్రిడ్జి నిర్మించే వరకు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యామ్యాయ మార్గాలను అన్వేషించి రోడ్డు మధ్యలో డివైండర్ పై కిలో మీటరు పొడవున ఇనుప కంచె నిర్మించారు. అదే సమయంలో గ్రామం మధ్యలో ఉన్న ఓ చిన్న కల్వర్టును మనుషులు దాటడానికి ఏర్పాటు చేశారు. దీంతో కొంత కాలంగా గ్రామస్థులు ఎక్కడ పడితే అక్కడ రోడ్డు దాటడానికి వీలు లేకుండా అయింది.

అంత వరకు బాగానే ఉన్నా ఈ మధ్యకాలంలో గ్రామానికి చెందిన కొంత మంది ఇనుప కంచెను కన్నం చేసి రోడ్డు దాటడం మొదలు పెట్టారు. దీంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. ఎప్పుడు ప్రమాదాలు చోటు చేసుకుంటాయోనని అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రమాదాలు జరిగినప్పుడు ఆ నెపాన్ని అధికారుల మీదికి మోపే గ్రామస్థులు, పెద్దలు కంచెను తొలగించిన వారిని వారించకపోవడం, దాన్ని పునరిద్ధరించక పోవడం గమనార్హం.

బాధ్యత మరిచిన ఎల్అండ్‌టీ అధికారులు...

ప్రమాదాల నివారణ కోసం జానంపేటలో ఏర్పాటు చేసిన కంచెను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఎల్అండ్‌టీ అధికారులు బాధ్యత మరిచి వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్వర్టులో నీళ్లు నిలిచి ప్రజలు దాటడానికి పనికి రాకుండా మారింది. అందువల్లే కంచెను ధ్వంసం చేశారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైన ఎల్అండ్‌టీ వారు స్పందించి ధ్వంసం చేసిన ఇనుప కంచెను పునరుద్ధరించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

శ్రావణ శనివారం - దైవ దర్శనం

అడ్డాకుల: మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామంలో వెలసిన చరిత్ర ప్రసిద్ధి చెందిన చిత్రపల్లి ఆంజనేయస్వామి దేవస్థానం శనివారం భక్తుల రాకతో కళకళలాడింది. గ్రామానికి కిలో మీటరు దూరంలో ఉన్న క్షేత్రానికి జిల్లా నలుమూలల నుంచి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆంజనేయస్వామికి ఆకుల పూజలు నిర్వహించారు. అదే ప్రాంగణంలో ఉన్న సీతారామస్వామి, విఘ్నేశ్వరుడిగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. క్షేత్రంలో ఎకరం విస్తీర్ణంలో విస్తరించని భారీ మర్రివృక్షం కింద వంటా వార్పు చేసుకొని సేద తీరారు. చిన్నారులు మర్రి ఊడలతో ఊయలలు ఊగుతూ ఉల్లాసంగా గడిపారు. దేవాలయంలో శ్రావణ మాసం శోభ కనిపించింది.



మర్రిచెట్టుకింద ఆటలాడుతున్న చిన్నారులు

జీఎస్‌టీకి వ్యతిరేకంగా పోరాడుదాం

- ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం



మాట్లాడుతున్న సూర్యం, ఇతర నాయకులు

చిన్నచింతకుంట: లక్షలాది మంది బీడీ కార్మికుల ఉపాధిని దెబ్బ తీసే జీఎస్‌టీకి వ్యతిరేకంగా బీడీ కార్మికులు ఉద్యమించాలని దీని కోసం కలిసి కట్టుగా పోరాడుదామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమపై ఎంతో మంది ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని పరిశ్రమపై ఇంత పెద్ద మొత్తంలో జీఎస్‌టీ పన్ను విధించి బీడీ పరిశ్రమ నడ్డి విసరడం న్యాయం కాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిశీలించి ఈ విషయాన్ని పరిగణంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికి ఆలోచించకుండ బీడీ పరిశ్రమపై జీఎస్‌టీని అమలు పర్చడం సరైంది కాదని ఆరోపించారు. ఈనెల 14న సీసీకుంట మండల కేంద్రంలో జీఎస్‌టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జిల్లా సదస్సును నిర్వహించ తలపెట్టినట్లు కార్మికులంతా హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవదానం, ఉపాధ్యక్షులు కొండన్న, పెంటన్న, అడవన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర సర్వే

చిన్నచింతకుంట/ అడ్డాకుల: చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి, అడ్డాకుల మండలం పొన్నకల్, రాచాల శాఖాపూర్, వర్నె ముత్యాలంపల్లిలో శనివారం రెవెన్యూ అధికారులు రైతు సమగ్ర భూ సర్వే కార్యక్రమం చేపట్టారు. ఇందులో పట్టాదారు పాసుపుస్తకాల పరిశీలన వాటిలో తప్పొప్పులను, వివరాలను సేకరించారు. కార్యక్రమంలో అడ్డాకుల తహసీల్దార్ కళ్యాణి, డిప్యూటి తహసీల్దార్ కిషోర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి జలాభిషేకం

అడ్డాకుల: కందూర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం జలాభిషేకం చేయనున్నట్లు సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఈఓ నర్సింహులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది వర్షాలు లేక రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతుండడంతో స్వామి వారికి జలాభిషేకం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్వామి వారి కోనేరులోని పవిత్ర జలంతో శివలింగం మునిగిపోయే వరకు నింపనున్నారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

'నీటిని నిల్వ ఉంచకండి'

మానవపాడు: ఇంటి ఆవరణలో నిలువ ఉన్న నీటిని తొలగించుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖాధికారులు సూచించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారులు హరినాథ్, త్రినాథ్, రాజేంద్ర శనివారం అమరవాయి గ్రామాన్ని పరిశీలించారు. మండల వైద్య సిబ్బందితో కలిసి వారు రెండు టీంలుగా ఏర్పడి ప్రతి ఇంటికీ తిరిగి పరిశీలించారు. నీరు నిల్వ చేసు కున్న గృహాల వారికి అవగాహన కల్పించి వాటిని పారబోయించారు. పాత టెర్లు, వృథాగా పడవేసిన టెంకాయల్లో నిల్వ ఉన్న నీటిలోనూ, మురుగు కాలువలోనూ లార్వా ఏర్పడుతుందని, దీని నుంచి దోమలు వృద్ధి చెందుతాయన్నారు.

సినిమా గైడ్



రాఘువేంద్ర : నక్షత్రం

కూరగాయల ధరలు



రూపాయల్లో..

పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చెంచులకు మెరుగైన వైద్యం

- రాష్ట్రంలో వైద్య సిబ్బంది పనితీరు భేష్
- మన్ననూర్ వైద్య శాలలో పరిశీలన
- బాలింతకు కేసీఆర్ కిట్టు పంపిణీ
- తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ తివారి

మన్ననూర్(అమ్రాబాద్): నల్లమల ప్రాంతంలో జీవిస్తున్న చెంచు, గిరిజనులకు మరింత మెరుగైన వైద్య సేవలు రాష్ట్రంలో అందుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ తివారి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్ గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అన్ని వార్డులను పరిశీలించారు. వైద్య సేవలు మరింత ముందుకు తీసుకెళ్ళే విధంగా వైద్య సిబ్బంది సిద్ధంగా ఉందని, సేవలను మరింత స్థాయిలో పెంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. గతంలో గర్భిణిలకు కాన్పులు కావాలన్నా చాలా రకాలుగా ఇబ్బందులు పడేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రత్యేక వైద్య కేంద్రాల్లో గర్భిణి కాన్పులు 4లక్షలకు పైగానే ఉన్నాయని, గతంలో 2లక్షలుదాటేవి కావని గుర్తు చేశారు. అనంతరం వైద్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు.

అనంతరం అమ్రాబాద్ మండలం మన్ననూర్ పీహెచ్‌సీలో ప్రసవించిన ఓ మహిళను ఆయన ఆప్యాయంగా పలకరించారు. ప్రసవం ఎక్కడ జరిగిందమ్మా.. పిల్లా పాపలు ఆరోగ్యంగా ఉన్నారా.. మీ అకౌంట్‌లో డబ్బులు పడుతున్నాయా ? అని అడిగారు. డబ్బులతో ఏం చేస్తారని ఆమె భర్తను అడగ్గా ప్రైవేట్ ఆసుపత్రిలో చూపిస్తామని సమాధానం ఇవ్వడంతో ఆయన అలా కాదయ్యా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలున్నాయని, వినియోగించుకోవాలని, కేసీఆర్ కిట్‌ను సద్వినియోగం చేసుకొని ఆ డబ్బులతో పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చూపించుకోవాలని సూచించారు.



సీఎం కేసీఆర్ కిట్టును పంపిణీ చేస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ తివారి

ఐటీడీఏ ద్వారా వైద్య సేవలను అందించాలి : సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు, మన్ననూర్

గతంలో ఐటీడీఏ ద్వారా ఒక డీఎంహెచ్ఓతోపాటు స్టాఫ్‌నర్స్, ఏఎన్ఎంను నియమించి చెంచు గూడాలలో వైద్య సేవలందించేలా ఏర్పాటు చేశారని, గత మూడునాలుగేళ్లనుంచి ఈ వ్యవస్థ నీరుగారడంతో ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియపరిచామని, ప్రస్తుతం మీరు కూడా చర్యలు తీసుకొని ఐటీడీఏ ద్వారా అప్పటి లాగే అన్ని పోస్టులను ఏర్పాటు చేయాలని మన్ననూర్ సర్పంచ్ నిమ్మల శ్రీనివాసులు, ముఖ్య కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఐటీడీఏ పీఓగా విధులు నిర్వహించానని, కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశానని, ఈ ప్రాంతంపై చాలా పట్టు ఉందని, తప్పకుండా చెంచులకు మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులతో మాట్లాడి సేవలందిస్తామన్నారు. ఆశావర్కర్లతో పాటు ఏఎన్ఎంలకు వేతనాలు పెంచే ఆలోచనలో ఉన్నామని హామీ ఇచ్చారు.

నల్లమల ప్రాంతంలో మెరుగైన వనమూలికలున్నాయని, అందుకు గతంలోనే ఈ ప్రాంతంలో అయుర్వేదిక్ వైద్యశాలను నెలకొల్పారని డాక్టర్ జాన్సన్ తెలంగాణ రాజేష్ తివారికి విన్నవించారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న ఆయుర్వేదిక్ దవాఖానకు మన్ననూర్, కొండనాగుల, సిద్దాపూర్, వెంకటేశ్వర్లబావికి సంబంధించిన సొంత భవనాలు గత 36 సంవత్సరాలుగా లేకపోవడంతో పాత ఇళ్ళల్లో వైద్యం అందిస్తున్నామని, ఆయుర్వేదిక్ వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా సుముఖంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్, డిప్యూటీ డీఎంహెచ్ఓ రవిశంకర్, ఏడీఎం వెంకట్, డీఐఓ శాయినాథ్, ఉప మలేరియా నివారణ అధికారి అశోక్‌ప్రసాద్, డాక్టర్‌లు రూప, అనూష, ప్రశాంత్‌కుమార్, వైస్ ఎంపీపీ సంబుశోభ, టీఆర్ఎస్ నాయకులు జూలూరి సత్యనారాయణ, సంబువెంకటరమణ, వైద్య సిబ్బంది ఉన్నారు. అమ్రాబాద్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దోమలపెంట ఎస్సై కృష్ణయ్య, పదర ఎస్సై రాంబాబులు బందోబస్తు పర్యవేక్షించారు.

కేసీఆర్ కిట్ల పంపిణీకి రూ.600కోట్లు

కల్వకుర్తి అర్బన్ : రాష్ట్రంలో కేసీఆర్ కిట్ల పంపిణీకి రూ.600కోట్లు మంజూరయ్యాయని రాజేశ్వర్‌తివారి తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో 4లక్షల మంది గర్భిణిలు వైద్యం కోసం రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారన్నారు. కల్వకుర్తిలోని ప్రభుత్వాసుపత్రిని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులను, పరిసరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న మౌళిక వసతులు, కావాల్సిన అవసరాల గురించి ఆసుపత్రి ఇన్‌చార్జి వైద్యులు శివరాం, జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో రోగుల సంఖ్య పెరుగుతోందని, అందుకు అనుగుణంగా ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తి చేసేందుకు మూడు రోజుల్లో 2100 పోస్టులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నోటిఫికెషన్ రానుందని పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కావాల్సిన మౌళిక వసతుల నివేదికను ఇవ్వాలని కమిషనర్‌ను ఆదేశించారని రాజేశ్వర్‌తివారి తెలిపారు. నివేదిక అందగానే అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- మరో ఇద్దరి పరిస్థితి విషమం



మృతి చెందిన డ్రైవర్ హనుమంతు



మృతి చెందిన ప్రభుదాసు

ఇటిక్యాలరూరల్ : జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోరరోడ్డు ప్ర మాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఆగి ఉన్న డీసీఎంను ఒక పత్రిక వ్యా ను ఢీకొట్టడంతో డ్రైవరుతోపాటు మరోవ్యక్తి సంఘటన స్థలంలోనే మృత్యువాత పడ్డారు. ఈ ఘటనకు డ్రైవరు నిద్రావస్థే కారణమని పోలీసులు చెబుతున్నారు. ఇటిక్యాల ఎస్ఐ జగదీష్ కథనం ప్రకా రం బొలెరో మ్యాక్సీ పేపర్ తీసుకుని మహబూబ్‌నగర్ నుంచి నలుగురు ప్రయాణికులతో బయల్దేరింది. బీచుపల్లి దగ్గర రోడ్డుపక్కన నిలిచిఉన్న డీసీఎంను ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో డ్రైవ ర్ హనుమంతు (50) కర్నూలు జిల్లా మూడిమళ్ల గ్రామానికి చెందిన ప్రభుదాసు(40)అక్కడికక్కడే మృతి చెందారు. ప్రభుదాసు భార్య శ్యామల పరిస్థితి విషమంగా ఉంది. అలాగే లక్ష్మీదేవి, ఏసురత్నం భార్యభర్తలు. వీరిలో లక్ష్మీదేవి పరిస్థితి కూడా విషమంగా ఉండగా యేసు రత్నం కాలు విరిగింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించినట్లు వైద్యసిబ్బంది పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ బాలకోటి పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



ప్రమాదానికి గురైన బొలెరో మ్యాక్సీ

వేర్వేరు చోట్ల విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

ధరూర్/బల్మూరు/సిర్సవాడ(నాగర్‌కర్నూల్‌క్రైం): విద్యుదాఘాతానికి ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లాలో ముగ్గురు వ్యక్తులు బలయ్యారు. వారిలో ఇద్దరు రైతులు కాగా మరొక వ్యక్తి ఉన్నాడు. జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం అల్వాలపాడులో రైతు మృతిచెందగా, తాడూరు మండలంలోని సిర్సవాడ గ్రామంలో యువ రైతు శేఖర్‌గౌడ్ అసువులు బాశాడు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్‌మండలం నందివడ్డెమాX లో ఒకరు మరణించారు. వివరాల్లోకి వెళితే మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన శ్రీనివాసులు(48) తన అత్తగారి ఊరైన ధరూర్ మండలం అల్వలపాడులో స్థిరపడ్డారు. గ్రామంలో తమకున్న వ్యవసాయ పొలాన్ని సాగు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. శనివారం ఉదయం ఆయిల్ ఇంజాX మోటార్‌ను సరిచేస్తుండగా పక్కనే ఉన్న ట్రాX స్ఫార్మర్‌కు విద్యుX వైర్లు అర్త్ కావడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. గట్టిగా కేకలు వేయగా పక్కనే ఉన్న కుమారుడు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం గద్వాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించి భార్య సరోజమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కేశవరావు తెలిపారు. మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు.



రైతు శేఖర్ గౌడ్ మృతదేహం



రైతు శ్రీనివాసులు మృతదేహం



రామకృష్ణ మృతదేహం

అలాగే నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం తమ్మన్‌పేట గ్రామానికి చెందిన మద్యనగడ్ల రామకృష్ణ(28) అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య వరలక్ష్మి, బల్మూర్ ఎస్సై వెంకన్న వివరాల ప్రకారం శనివారం ఉదయం బహిర్భూమికి వెళ్లి గ్రామ సమీపంలో ట్రాన్స్ ఫార్మర్ దగ్గర వెదురుబొంగును పట్టుకోగా విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

విద్యుదాఘాతానికి యువ రైతు చుక్కశేఖర్‌గౌడ్(28) మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు మండలం సిర్సవాడ గ్రామంలో శనివారం సాయంత్రం చోటు చేసుకున్నట్లు ఇనX చార్జి ఎస్సై కనకయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు పేర్కొన్నారు. శేఖర్‌గౌడ్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యుల రోదలను పలువురిని కంటతడి పెట్టించాయి. గ్రామంలో అందరితో సఖ్యతగా ఉండే శేఖర్‌గౌడ్ ఆకస్మిక మృతి అందరినీ కలచివేస్తోంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. మృతుడికి భార్య పావని, మూడు సంవత్సరాల కుమారుడు జట్విన్‌లు ఉన్నారు.

సమస్యలతో సతమతం

● నీటి కోసం ఇబ్బంది పడుతున్న జనం ● చీకటైతే పాములతో భయం
● సమస్యలను పరిష్కరించాలంటున్న న్యూ గణేష్‌నగర్ కాలనీవాసులు


ముళ్ల పొదల మధ్యన మట్టిరోడ్డు

గణేష్‌నగర్(హనుమాన్‌పుర): పట్టణంలోని గణేష్ నగర్‌కాలనీలో సమస్యలు తిష్ఠవేశాయి..హనుమాన్ పుర, గణేష్‌నగర్ మధ్యన ఉన్న న్యూ గణేష్‌నగర్‌లో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. నీటి సమస్యతో జనం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపడుతున్నామని చెబుతున్నా ఇక్కడ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. వచ్చే నిధులు వార్డు అభివృద్ధికి మాత్రం చాలడం లేదు.. ఓవైపు పలు కాలనీల్లో పనులు జరుగుతున్నా ఇంకోవైపు పలుకాలనీలలో మౌలిక వసతులు లేక జనం ఇబ్బందిపడుతున్నారు. ఇటీవల విడుదలైన నిధులు కొన్ని కాలనీలకే పరిమితమవ గా న్యూగణేష్‌నగర్ కాలనీ ప్రజలు అభివృద్ధి పనులకోసం ఎదురుచూస్తున్నారు. కాలనీలో సీసీ రోడ్లు, మురుగుకాలువలు లేని దుస్థితి. రోడ్లు లేక చెట్ల పొదల మధ్యనుంచే నడవాల్సి వస్తోంది.. చీకటైతే పొదల మధ్య నడవలేని పరిస్థితి నెలకొంది. పాములు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్రాణాలు అరచేత పట్టుకుని తిరగాల్సి వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. విద్యుత్ సమస్య కూడా తీవ్రంగా ఉన్నది. విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేక చీకట్లో మగ్గాల్సిన దుస్థితి. మున్సిపల్ అధికారులు, పాలకులు ఇప్పటికైనా స్పందించి వార్డు సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.


కాలనీలో ఇదే.. డ్రైనేజీ


చెరువును తలపిస్తున్న మురుగునీటి కుంట

గుడిసెల్లో ఉంటున్నందుకు చిన్నచూపా ?



మా కాలనీలో ఇళ్లు చాలా తక్కువ. నేను పూరి గుడిసెల్లో ఉంటున్నాను. కాలనీలో కరెంట్‌లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నాం. ఎన్నో సార్లు కౌన్సిలర్‌ను అడిగాం. రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు వేయించాలని చెప్పినం. చేస్తామని చెప్పినా ఇప్పటివరకు చేయలేదు. కనీసం ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ అయినా తమ సమస్యలు పరిష్కంచేలా చర్యలు తీసుకోవాలి.

\- కోటేష్, స్థానికుడు

విద్యుత్ స్తంభాలు వేయించండి



కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక అంధకారంలో మగ్గుతున్నాం. కనీసం స్తంభాలు వేస్తే వైర్లు మేమే తెచ్చుకుంటామన్నాం. ప్రజాప్రతినిధులు వార్డులో పర్యటించినప్పుడు కూడా సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లాం. అయినా ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదు. సామాన్యులపై రాజకీయాలు చేస్తున్నారు.

\- సాయి, స్థానికుడు

అడవిలో బతుకుతున్నాం



మేము పట్టణంలో ఉన్నట్లు లేదు. ఎక్కడో అడవిలో బతుకుతున్నట్లుగా ఉంది. ఇక్కడ వసతులు లేవు. చీకట్లో వర్షం పడితే ఇబ్బందికరం. ఇతర కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు కాలనీలో నిలిచిపో వడం వల్ల దోమలు, పందులు స్వైరవి హారం చేస్తున్నాయి. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

\- బీరమ్మ, కాలనీవాసి

టీటీడీ ఆధ్వర్యంలో..

రేపు కృష్ణాష్టమి వేడుకలు


సమావేశంలో మాట్లాడుతున్న నిర్వాహకులు

మహబూబ్‌నగర్ టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు ధర్మప్రచార మండలి అధ్యక్షుడు ఎత్తవు కేశవులు తెలిపారు. శనివారం మండలి సభ్యులతో జిల్లాకేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించారు. తొమ్మిదోవిడత మనగుడి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 ప్రాంతాల్లో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గోపూజ, ఉట్లోత్సవం నిర్వహిస్తామన్నారు. దళితవాడలో జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అదేరోజు టీటీడీ కల్యాణ మండపంలో గోపూజ, ఉట్లోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ధర్మప్రచార మండలి శ్రీవారి సేవకులు ఉత్తరపల్లి రామాచారి, బి నాగన్న, సురేష్‌చందర్ దూత్ , వెంకటనర్సింహ, గోపాల్, రాజు, ఈశ్వర్, ఆంజనేయులు, చిన్నవెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులతో కిటకిటలాడిన బస్టాండ్

మహబూబ్‌నగర్ టౌన్: శ్రావణశనివారంతో పాటు శుభాకార్యాలు, గృహప్రవేశాలు, వరుస సెలవు ఉండడంతో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాలకు వెళ్లే బస్సులు వేళకు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. దానితో కంట్రోలర్ డీఎంకు సమాచారం ఇచ్చి బస్సులను ఏర్పాటు చేయించారు.

● **వరస సెలవులే కారణం: డీఎం**

వరుస సెలవులు, శుభాకార్యాలు, శ్రావణ శనివారం కావడంతో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉందని మహబూబ్‌నగర్ డీఎం రాజగోపాల్‌రావు ఆంధ్రజ్యోతికి తెలిపారు. బస్సులను వేళ ప్రకారం నడిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రయాణికులకు అసౌకర్యం కల్గకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.



సందడిగా ఉన్న బస్టాండ్

రేపు వ్యవసాయ కమీషన్ వ్యాపారుల సమావేశం

మహబూబ్‌నగర్‌టౌన్: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం ఉదయం ఉమ్మడి జిల్లా మార్కెట్ యార్డుల్లోని కమీషన్ వ్యాపారుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మహబూబ్‌నగర్, గ్రీన్స్ సీడ్స్ మార్చెంట్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త చం ద్రశేఖర్ ఒక ప్రకటనలో ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో మార్చెంట్ అసోసి యేషన్ అధ్య క్షుడు కె. చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇ-నామ్ సాఫ్ట్‌వేర్ సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. కమీషన్ వ్యాపారులు హాజరుకావాలన్నారు.

జిల్లా క్లబ్‌లో క్రీడాపోటీలు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల ఆటలపోటీలు శనివారం జిల్లా క్లబ్‌లో నిర్వహించారు. పోటీలను అధ్యక్షుడు అనంత్ రెడ్డి, చంద్రమౌళి ప్రారంభించారు. షెటిల్ పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రికెట్ పోటీలను ఆదివారం పిల్లలమర్రి సమీపంలోని కొత్త స్టేడియంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సినిమా సమాచారం

మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	వాసూకి
మహేశ్వరి	అర్ధరాత్రి హత్యలు
శ్రీకృష్ణ	ముబారక్

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	50
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	60	బిర్నీస్	46
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	14

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

నేడు భక్తమార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన

ఊట్కూర్: మండలంలోని పులిమామిడి గ్రామంలో గల భక్తమార్కండేయ స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం భక్త మార్కండేయ, నందీశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు పద్మశాలి సంఘం నాయకులు, కార్యక్రమ నిర్వహకులు రాజరమేశ్ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.బాబురావ్, మహిళ అధ్యక్షురాలు అరుణ, విగ్రహదాత బి.కోదండపాణి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దుంగల్
మద్దూర్
సత్యనారాయణ : ఫిదా
కోస్గి
శ్రీలక్ష్మి : జయజానకి నాయక

సంత.. మా ఊరి సంత



కోస్గి సంతలో రోడ్డుపై విక్రయాలు చేస్తున్న వ్యాపారులు

- కోస్గి సంతలో ఇబ్బందులెన్నో..
- రోడ్లపైనే క్రయ విక్రయాలు
- మార్కెట్ కల సాకారమయ్యేనా.?!



సంతలో ఇరుక్కుపోయిన వాహనాలు

కోస్గి రూరల్ : కొడంగల్ నియోజకవర్గంలోనే కోస్గి మార్కెట్ అత్యంత పెద్ద మార్కెట్. ప్రతి ఆదివారం ఇక్కడ సంత జరుగుతూ ఉంటుంది. సంతకు పట్టణ ప్రజలే కాకుండా, చుట్టుపక్కల మండలాలైన కొడంగల్, మద్దూర్, దౌల్తాబాద్, గండీడ్ మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి క్రయవిక్రయాలు జరుపుతుంటారు. కాగా, సంత కోసం పట్టణంలో సరైన మార్కెట్ లేకపోవడంతో స్థానిక శివాజీచౌరస్తా నుంచి గ్రామ పంచాయతీ వరకు దాదాపు అరకిలోమీటర్ వరకు సంత వ్యాపారంతో పట్టణం మరింత ఇరుకుగా మారుతోంది. ముఖ్యంగా ఆదివారం సంత జరుగుతుండడంతో ఈ దారి మొత్తం ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. సంత దారి గుండానే పరిగికి ఆర్టీసీ బస్సులు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. ఆదివారం ఈ రూట్‌లో వెళ్లాలంటే వాహనదారులు జంకుతుంటారు. పెద్దపెద్ద వాహనాలు సంత మార్కెట్‌లోకి వెళ్లకుండా స్థానిక పోలీసులు బారిగేట్లను ఏర్పాటుచేశారు. అయితే ఇక్కడ వారి పర్యవేక్షణ లేకపోవడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు సంత మధ్యలో ఇరుక్కొని గంటల పాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని వ్యాపారులు తెలిపారు. మరోపక్క రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌కి ఇరువైపులా కూరగాయలు పెట్టుకొని వ్యాపారులు నిర్వహిస్తుండడంతో రోడ్డు మరింత ఆక్రమణకు గురై కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పోతోందని స్థానికులు తెలిపారు. మరోవైపు ఈ దారిలోనే ప్రభుత్వ ఆసుపత్రి ఉండడంతో రోగులను త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని 108 డ్రైవర్లు తెలిపారు.

వసతుల కల్పనలో పంచాయతీ విఫలం

కాగా, కోస్గి పట్టణంలో మార్కెట్ కల ఎప్పటికి నెరవేరునోనని వ్యాపారులు వాపోతున్నారు. సంత ద్వారా పంచాయతీకి లక్షలో ఆదాయం వస్తున్నా కనీస వసతులు కల్పించడంలో వారు విఫలమయ్యారు. ఇక ఇక్కడి ప్రజా ప్రతినిధులు సైతం ఇచ్చిన హామీలను నెర వేర్చకపోవడంతో స్థానికులతో పాటు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఇప్పటికైనా వారు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

• ఇంటర్వ్యూ

నీతి ఆయోగ్ నిధులతోనే అభివృద్ధి పనులు

- సర్పంచX ఎం.భాస్కర్



ఊట్కూర్ : నీతి ఆయోగ్ ద్వారా కేంద్రం అందించిన నిధులతోనే గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఊట్కూర్ గ్రామ సర్పంచ్ ఎం.భాస్కర్ అన్నారు. శనివారం ఆయన గ్రామ అభివృద్ధి పనులపై 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఏనిధులతో గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టారు.?

ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా పంచాయతీలకు ఇస్తున్న నిధులతోనే గ్రామ అభివృద్ధి పనులు చేయడం జరుగుతున్నది.

ఇప్పటివరకు ఎన్ని నిధులు పంచాయతీకి వచ్చినవి.?

సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరంలో ఆరునెలలకోసారి రూ.6లక్షల 50వేల చొప్పున రెండు సార్లు, కేంద్రం నిధులు 13వ ఆర్థిక సంఘం ద్వారా రావడం జరిగింది. అనంతరం మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఆరు నెలలకోసారి చొప్పున రూ.22 లక్షల ప్రకారం మూడేళ్లకు ఒక కోటి 32 లక్షలు వచ్చాయి.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు వచ్చాయి.?

కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నర సంవత్సర కాలంలో ఒక్క రూపాయి కూడా రాలేదు. నీతిఆయోగ్ ఏర్పడిన తర్వాత రాష్ట్ర స్థాయిలో ఇప్పటివరకు కమిటీ ఏర్పాటు జరగలేదు. నిధులు ఎలా ఇస్తారు. పైగా పంచాయతీకి వచ్చే సాధారణ నిధులు కూడా ఇవ్వడం లేదు.

సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టారు.?

గత సంవత్సరం గ్రామంలో రూ.30 లక్షలతో సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది. ఈ సంవత్సరం రూ.20లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ.25 లక్షలతో సీసీ డ్రైనేజీలు వేశాం. ఇంకా రూ.10లక్షల పనులు చేయాల్సి ఉంది. ముస్లిం శ్మశానవాటిక వివాదం ముగిసిన తర్వాత రూ.5లక్షలతో కంపౌండ్‌వాల్ నిర్మించాను. హిందూ శ్మశానవాటికలో దహన సంస్కారాల కోసం రూ.5 లక్షలతో చిమ్ని ఏర్పాటుకు తీర్మానించాం తొందరలో పనులు ప్రారంభిస్తాం. గ్రామంలో 26 వోల్టుల ఎల్ఈడీలు రూ.2లక్షతో సొంతం డబ్బు ద్వారా వేయడం జరిగింది.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని పూర్తి చేశారా.?

గ్రామంలో సంత ఏర్పాటు తప్ప అన్ని హామీలు పూర్తి చేశాను.

మిగిలిన సంవత్సరాల కాలంలో గ్రామంలో ఇంకా ఏమైనా చేయాలని సంకల్పించారా.?

గ్రామంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో గల ఇరువర్గాల శ్మశానవాటిక మధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరించి కంపౌండ్‌వాల్ నిర్మించడం, ప్రధాన రోడ్ల వెంట చెట్లు పెంచడం, గ్రామానికి ముఖద్వారం ఏర్పాటు చేయడం తదితర పనులు చేయాల్సి ఉంది.

దరఖాస్తులను విచారించి, పరిష్కరించాలి

- తహసీల్దార్ తిరుపతయ్య

ఊట్కూర్: షాదీముబారక్, కళ్యాణలక్ష్మీతో పాటు, భూబదలాయింపు దరఖాస్తులన్ని పెండింగ్‌లో ఉంచకుండా విచారణ పూర్తిచేసి పరిష్కరించాలని తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాల వీఆర్‌ఓలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వీఆర్‌ఓలకు సూచనలు, సలహాలు చేశారు. సమావేశంలో ఆర్‌ఐ సతీష్‌కుమార్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కాళప్ప, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, వీఆర్‌ఓలు సిద్దప్ప, హన్మేష్‌చారి, భీమయ్య, సాయిబన్న, అంజయ్య తదితరులున్నారు.

రైల్వే లైను పనులను అడ్డుకున్న రైతులు

కృష్ణ: దేవరకద్ర నుంచి కృష్ణ వరకు ఏర్పాటుచేస్తున్న రైల్వేలైను పనులను శనివారం రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సదరు రైల్వేలైను నిర్మాణంలో తాము భూములు కోల్పోతున్నామని ప్రభుత్వం ఇంతవరకు పరిహారం చెల్లించలేదన్నారు. పరిహారం విషయంలో తమకు న్యాయం జరిగేంత వరకు పనులను కొనసాగించనివ్వబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోపక్క ఖరీఫ్ సాగుకు సంబంధించి ఎలాంటి సూచనలు ఇవ్వకుండా తీరా తాము పంటలు సాగుచేశాక ఆ భూములను రైల్వే లైను నిర్మాణానికి అప్పగించాలని చెప్పడం సరికాదని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు సిద్ధప్ప, జనార్దనమ్మ, సురేష్, ఉప సర్పంచX నల్లే నర్సప్ప, జగదీశX తదితరులున్నారు.

స్వామివారికి జల్దిబిందెతో అభిషేకం

మాగనూర్: స్థానికంగా వెలిసిన లక్ష్మీనర్సింహస్వామికి భక్తులు శనివారం కృష్ణానది నీటిని తీసుకొచ్చి జల్దిబిందెతో అభిషేకం చేశారు. అంతకుముందు ఉత్సవమూర్తిని కృష్ణానదికి తీసుకెళ్లి స్నానాలు చేయించి, ప్రత్యేక పూజలు చేశారు.

'బస్‌పాస్‌లకు కౌంటర్‌ను ఏర్పాటు చేయాలి'

మక్తల్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో విద్యార్థులకు బస్‌పాస్ సౌకర్యం కోసం రెన్యూవల్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో ఆ శాఖ అధికారులను కోరారు. ఆనX లైనX సౌకర్యమున్నా నెట్‌వర్క్ సమస్యతో విద్యార్థులు పాస్‌లను రెన్యూవల్ చేసుకోలేకపోతున్నారని వాపోయారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నర్వ: మండలంలోని పాతర్‌చేడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు దుస్తులను, టైలను హెచX ఎం వెంకటేశ్వర్‌రెడ్డి అందించారు. కార్యక్రమంలో సర్పంచX లక్ష్మీనర్సింహ తదితరులున్నారు.

ఘనంగా గండి హనుమాన‌X మహోత్సవం

- భారీ బందోబస్తు మధ్య జల్దోత్సవ ఊరేగింపు

మద్దూర్: మండలంలోని దోరేపల్లి శివారులో గల గండి హనుమాన‌X ఆంజనేయస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆచారం ప్రకారం దోరేపల్లి నుంచి గండి హనుమాన‌X వరకు నిర్వహించిన జల్దోత్సవ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు హాజరై స్వామివారికి పూజలు చేశారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి హుండీ ద్వారా రూ.39,276 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మ‌నX వీరప్ప, సభ్యులు విఠలయ్యగౌడ్, సర్పంచX సీతాబాయి, అనిల్‌నాయక్, బిచ్చప్ప, కన్నప్ప, అనంతయ్య, వెంకటయ్య తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగాయి.

భారీ బందోబస్తు మధ్య ఉత్సవాలు

ఉత్సవ నిర్వహణపై గతంలో జరిగిన వివాదాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నారాయణపేట డీఎస్పీ, సీఐల సమక్షంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఆయా గ్రామాల దారుల్లో పోలీసులు నిఘా పెట్టారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

గుండుమాల్‌లో...

కోస్గి రూరల్ : మండలంలోని గుండుమాల్ గ్రామ శివారులో గల గండిహనుమాన‌X దేవాలయంలో శ్రావణ మాసం మూడో శనివారాన్ని పురస్కరించుకొని శనివారం ఆలయ ఆవరణలో జాతర ఉత్సవాలను నిర్వహించారు. దోరెపల్లి-గుండుమాల్ గ్రామ శివారులో ఉన్న గండి హనుమాన‌X దేవాలయంలో కోస్గి మండలానికి చెందుతుందా.? లేక మద్దూర్ మండలానికి చెందుతుందా? అని అధికారులు తెలుపకపోవడంతో పోలీసుల బందోబస్తు మధ్య జాతర ఉత్సవాలు శనివారం ప్రశాంతంగా కొనసాగాయి. మొదట గుండుమాల్ సర్పంచX సురేష్‌రెడ్డి గ్రామస్థులతో కలిసి దర్శనం చేసుకున్నారు. ఆయన అక్కడ్నుంచి వెళ్లిన తర్వాత పోలీసులు దోరేపల్లి గ్రామస్థులను దర్శనానికి అనుమతినివ్వడంతో ఎడ్ల బండతో గ్రామస్థులు ప్రదక్షిణలు నిర్వహించి, జల్దోత్సవం జరిపారు.



మద్దూర్ మండలం దోరేపల్లి శివారులోని హనుమాన్ దేవాలయంలో జల్దోత్సవ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

చైతన్యంతోనే హక్కుల సాధన

- బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు రాచూరి శ్రీనివాస్

నర్వ: గ్రామీణ ప్రాంతాల్లోని బుడగ జంగాలు అందరితో కలిసిఉండి హక్కులను సాధించు కుందామని బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు రాచూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి బుడగ జంగాల సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. ఒకప్పుడు బుడగ జంగాలు సంచార జాతులుగా తిరుగుతూ గుర్తింపు లేకుండా ఉండేవారని, ప్రస్తుతం ఆయా గ్రామాల్లో స్థిర నివాసాలతో పాటు, రేషనX , ఆధార్ కార్డులతో ఉన్నవారు సంబంధిత అధికారులతో సన్నిహితంగా ఉండి ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి బుడగ జంగాల మండల, గ్రామ కమిటీలను ఎన్నుకొని వారిలో అర్హులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించడం జరిగిందన్నారు. అంతకుముందు గ్రామంలో బుడగ జంగాలు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుడిసె వెంకటయ్య, బుడగ జంగాల నాయకులు శాంతప్ప, రమేష్, వెంకటేష్, గణేష్, శ్రీనివాసులు, మల్లేష్, రాజేష్, గోపాల్, రాంలింగం, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మహబూబ్‌నగర్
9
ఆదివారం 13 ఆగస్టు 2017
సిటీ

14న విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

మహబూబ్‌నగర్ టౌన్: ఈనెల 14న విశ్వహిందూపరిషత్ ఆవిర్భావ దినోత్సవం, శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని ప్రతి హిందూ దేవాలయంపై కాషాయజెండా ఎగుర వేయాలని వీహెచ్ పీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్ది యాదిరెడ్డి, నలిగేశి లక్ష్మీనారాయణ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణప్రజలు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రైవేటు ఆస్పత్రి ఎదుట ఆందోళన



బాధితులకు సర్ది చెబుతున్న పోలీసులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామానికి చెందిన సోను (21) అనే యువతి శుక్రవారం చికిత్స పొందుతూ యువతి మృతిచెందింది. ఇందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ మృతురాలి బంధువుల ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. పోలీసులు వచ్చి గొడవను సర్దుమనిగింపజేశారు. మళ్లీ మరుసటి రోజు శనివారం కూడా మృతురాలి బంధువులు, గిరిజన సంఘాల నాయకులు ఆందోళన చేసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ చనిపోయిందని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.పోలీసులు రంగప్రవేశం చేసి జనాలను అక్కడి నుంచి పంపించారు. ఆస్పత్రి యాజమాన్యం, కొందరు నాయకులతో మాట్లాడి గొడవను సర్దుమనిగింపజేశారు.

హలో.. ఎక్కడన్నా..

స్వాగత హోటల్‌లో ఉన్నా..

- అక్కడికే రావాలా... రాయల
- అన్ని పనులకు అడ్డా



హోటల్‌లో ముచ్చటిస్తున్న కస్టమర్లు

వన్‌టౌన్ (భగీరథ కాలనీ): నిత్యం రద్దీగా ఉండే ప్రాంత వన్ టౌన్ చౌరస్తా.. పలు వ్యాపార లావాదేవీలన్ని అక్కడ జరుగుతుంటాయి. వాటికి అడ్డ స్వాగత హోటల్ హాల్లో ఎక్కడ సతీషన్న ..స్వాగత్ హోటలో ఉన్న కేశవ్.. అవునా నీతో మాట్లాడాలి. ఒక్కడికే రావల.. రాయల ఎం చెప్పు.. ఏమిలేదన్న ఎప్పుడు భగీరథ వద్ద ఉండే వాడిని.. నిన్న మొన్న ఆ అడ్డమీద కన్పిస్తులేవని ఫోన్ చేస్తిని. ఏముందన్న వ్యాపారం అంత డల్లుందని అక్కడ రావటం లేదు. ఎం లేదన్న నిన్న మొన్న బైపాస్ సర్వే డబుల్ బెడ్‌రూంలు పూర్తి అవుతున్నాయి. దానికి దగ్గరనే కలెక్టర్‌ఆఫీసు పడుతుందంట మళ్లి నిన్న మొన్న బాగానే ప్లాట్లు అడుగుతున్నారు. అట్లనెనికి ఫోన్ చేస్తిగా ఈనాడు ఎన్కిల ఏమన్న ప్లాట్లు ఉన్న వేమొనని అంటున్నారు. గాని ఐ తడంటవ కేశవ్. ఏ లేదన్న అంత సాప్ చేసింద్రు. చుట్టు బాడర్ జెండలు కూడ పాతింద్రు.. ఔనా. నిన్న మొన్న అక్కడ రాలేదు. పట్టుపట్టి బైపాస్ పనులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నిన్న కూడ సర్వే చేసింద్రని తెలిసింది. అవునన్న రెవెన్యో వాళ్ల క్రిస్టిన్ పల్లి, బండమీదిపల్లి శివారులో తిరిగి ప్లాట్లు పోయిన వాళ్లభూమి పాస్ పుస్తకాలు, డాక్‌మెంట్లు జిరాక్స్‌లు తీసుకొని పరిశీలిస్తున్నారని తెలిసింది. అట్లయితే తొందరలోనే పనులు జరుగుతావి. నావి దానికి దగ్గరలోనే రెండు ప్లాట్లు ఉన్నావి.అమ్మిపెట్టు కేశవ్. సరేఅన్న. రియల్ వ్యాపారం ముచ్చట్లు ఇలా ఉంటే మరికొందరు ఇటివల కాలంలో నోట్ల రద్దు దాని పరి అవసరాల పట్ల ముచ్చట్లు అదే సమయంలో కొందరు వ్యాపారులు ఇలా అనేక వృత్తులకు సంబంధించిన వ్యక్తులు ఆ అడ్డపైన ప్రతి నిత్య సాంత్రం కలుసుకోని ఆ హోటల్‌లో చాయి తాగుతూ ముచ్చటిస్తున్నారు.

మర్లు రోడ్లు బాగు చేయాలి

- బీజేపీ పట్టణ అధ్యక్షుడు రతంగ్ పాండురంగారెడ్డి



బురదలో వరి నాటు వేసి నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

భగీరథకాలనీ: విలీన గ్రామ పంచాయతీ క్రిస్టియన్ పల్లిలోని ఎంవీఎస్ కళాశాల నుంచి మర్లు వెళ్లే ప్రధాన రహదారిని శనివారం బీజేపీ పట్టణ నా యకులు పరిశీలించారు. ఈ సందర్భం గా పట్టణ అధ్యక్షుడు రతంగపాండు రంగారెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం మర్లు ప్రాంత ప్రజలు గుంతల రోడ్డుతో అవస్థలు పడుతున్నారన్నారు. మర్లు అంటేనే మారుమూల ప్రాంతంలా ప ట్టణంలో తిరిగి ఆటోవాలాలు రావడం లేదని కాలనీవాసులు ఆవేదన చెందు తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మర్లు రోడ్డును బాగు చేయించాలని, వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పట్టణ కమిటీ నాయకులు పోతుల రాజేందర్‌రెడ్డి, మహేష్, నా గరాజు, కృష్ణ గుండ సంతోష్, చెన్నయ్య, శివకుమార్, నాయక్, తి రుపతి,అంజన్ కుమార్ తదితరులున్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

- క్రిస్టియన్ పల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

క్రిస్టియన్‌పల్లి(రాజేంద్రనగర్): వార్డుల్లో నెలకొన్న అన్ని సమస్యల ను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే 12 వ వార్డులోని క్రిస్టియన్ పల్లిలో పర్యటించారు. కాలనీలోని పలు వీధుల్లో తిరిగి ప్రజల ద్వారా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మురుగుకాలువలు, సీసీరోడ్లు, విద్యుత్ సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. పట్టణంలోని విలీన గ్రామాలకు రూ.2 కోట్లు మంజూరయ్యాయని, ఒక్కోవార్డుకు రూ.2 కోట్లు కేటాయించామని, ఈ నిధులతో క్రిస్టియన్ పల్లితో పాటు వార్డు లో ని అన్ని కాలనీలకు నిధులు కేటాయించి సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం అధికమొత్తంలో నిధులు కేటాయిస్తున్నదని తెలిపారు. కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిల్ చైర్ పర్సన్ రాధ, ఎంఈ సత్యనారాయణ, కౌన్సిలర్ ప్రసన్న, నాయకులు ఆనంద్ కుమార్‌గౌడ్, పల్లెరవి, సామెల్, క్రిష్టఫర్, రమేష్, శివరాజు పాల్గొన్నారు.



క్రిస్టియన్ కాలనీలో మురుగుకాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



వాకింగ్ ట్రాక్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ క్రీడలు: పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో చేపడుతున్న వాకింగ్ ట్రాక్ పనులను ఎమ్మెల్యే వి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. శనివారం మైదానంలో ఆయన పర్యటించారు. వాకింగ్‌ట్రాక్ పనులు పరిశీలించిన ఆయన అక్కడే ఉన్న అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడారు. బాలుర కళాశాల మైదానం పట్టణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండడంతో ప్రతిరోజు ఇక్కడికి వా కింగ్‌కు వస్తుంటారన్నారు. ట్రాక్ లేక ఇబ్బంది పడుతున్నట్లు తన దృష్టికి రావడంతో వెంటనే రూ.10 లక్షలు మంజూరు చేసి పనులు ప్రారంభిం చామన్నారు. మైదానం చుట్టూ ట్రాక్ నిర్మాణ పనులు జరుగుతున్నా యని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. కా ర్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణమోహన్, గ్రంథాలసంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ చైర్మన్ రా జేశ్వర్, సింగిల్ విండో చైర్మన్ కోర మోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే ధ్రువపత్రాలు దుర్వినియోగం

- ఎన్ ఎస్‌సీఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు కర్నె శ్రీశైలం

పాలమూరు: రాష్ట్రంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే దళితుల ధ్రువపత్రాలు దుర్వినియోగం అవుతున్నాయని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి(ఎన్ ఎస్‌సీఆర్‌పీఎస్)జాతీయ అధ్యక్షుడు కర్నె శ్రీశైలం ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిగ్రామంలో ఎన్ ఎస్‌సీఆర్‌పీఎస్‌ని బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో యం.బాలరాం, కె.వెంకటేష్, నాగశేఖర్, ఆదినారాయణ, యాంకి రమేష్, కె.యాదయ్య, సి.బి వెంకటేష్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీజేఏసీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం

పాలమూరు: రాష్ట్ర టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అరెస్టును నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా పట్టణ చైర్మన్ బి.వెంకటస్వామి, కె.బాలకిషన్, సీపీఐ కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో యం.ప్రభాకర్, బి.మణ్యం, సాజిదాసికిందర్, సౌభాగ్య, హనీఫ్‌అహ్మద్, మధుగౌడ్, కె.రాంమోహన్, మనోహర్, సురేష్, అరుణ, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విన్నర్స్ అకాడమి ఆధ్వర్యంలో...

డీఎస్సీపై అవగాహన

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం: పట్టణంలోని శ్రీ అనూస్ స్టడీ సర్కిల్‌లో శనివారం డీఎస్సీపై అవగాహన సదస్సును నిర్వహించారు. శ్రీ విన్నర్స్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా శ్రీ అనూ పబ్లిషర్స్ ఎడిటర్ పోనుగంటి శివయ్య హాజరై మాట్లాడుతూ అభ్యర్థులు సరైన కోచింగ్ ఎన్నుకుని నోటిఫికేషన్ కోసం ఎదురు చూడకుండా నిరంతరం చదవాలన్నారు. ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు పుట్టపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ అభ్యర్థులు దినపత్రికలను క్రమం తప్పకుండా చదువుతూ కరెంట్ ఎఫైర్స్‌పై దృష్టిసారించాలన్నారు. తీగల జాన్ రెడ్డి విద్యాధృక్పదాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. గణిత నిపుణులు జితేందర్‌రెడ్డి గణితంపై మెలుకవలు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

మహబూబ్‌నగర్‌క్రీడలు: హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లాకేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ఎంపికైనట్లు వ్యవస్థాపకుడు జహంగీర్‌పాష ఖాద్రి శనివారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మహాత్మాగాంధీరోడ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప లువురు అభినందించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, తిరుపతయ్య, బాలు, మహేంద్రనాయక్ పాల్గొన్నారు.

రెడ్డి జాగృతి కమిటీ ఎన్నిక

పాలమూరు: మహబూబ్‌నగర్ జిల్లా రెడ్డి జాగృతి కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా చంద్రకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా ఆల వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శిగా మోహన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

మౌంట్‌బాసిల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

మహబూబ్‌నగర్‌విద్యావిభాగం: పట్టణ శివారులోని మౌంట్‌బాసిల్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల నృత్యాలు చేశారు. భక్తిగీతాలను ఆలపించారు. అనంతరం ఉట్లుకొట్టి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనురాధ, శిరీష, పూజిత, చంద్రకళతో పాటు ప్రిన్సిపల్ పర్వీన్, సురేష్ పాల్గొన్నారు.

శ్రీ హర్ష విద్యానికేతన్ పాఠశాలలో..

పట్టణంలోని శ్రీ హర్ష విద్యానికేతన్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉట్లుకొట్టారు. పాఠశాల కరెస్పాండెంట్ కె అంబాజీ, ఉపాధ్యాయులు లావణ్య, వెంకటేశ్వరి, ఫర్జానా, మంగమ్మ, వెంకటమ్మ, రేణుక, జ్యోతితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

18న చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరం


సమావేశంలో కమిషనర్ సురేష్

నారాయణపేటటౌన్: చెవి, ముక్కు, గొంతు వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఈనెల 18న స్థానిక సిటిజన్స్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సురేష్ అన్నారు. శనివారం పేట మున్సిపాలిటిలో మహిళలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ శిబిరం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు రాజేశ్వరి తెలిపారు. పై సమస్యలు ఉన్నవారి ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చెరువు పనులను పరిశీలించిన ఏఈ

ధన్వాడ: మిషన్ కాకతీయ పథకంలో రూ.11లక్షల వ్యయంతో చేపట్టిన ధన్వాడ కర్నెకుంట చెరువు మరమ్మత్తు పనులను నీటి పారుదల శాఖ ఏఈ మంగారెడ్డి శుక్రవారం పరిశీలించారు.

'బీడీ కార్మికులకు పీఎఫ్ ఇవ్వాలి'

ధన్వాడ: ధన్వాడలోని వివిధ బీడీ ఫ్యాక్టరీలో పనిచేసే బీడీ కార్మికులకు అందరికి వెంటనే పీఎఫ్ ఇవ్వాని భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యదర్శి శివకుమార్, సంఘం నాయకులు బీంపల్లి పోలప్ప, చింతన్ పువ్వు నర్సిములు శనివారం ప్రకటనలో కోరారు. ప్రభుత్వం స్పందించి పీఎఫ్ ఇవ్వాలన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుండాలి: పీవైఎల్

నారాయణపేటరూరల్: గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనలో యువత ముందుండి పరిష్కార దిశగా పనిచేయాలని పీవైఎల్ జిల్లా, ఏరియా అధ్యక్షులు ప్రశాంత్, అంజనేయులు, మాజీ జిల్లా సహకార్యదర్శి హాజీ మల్లంగ్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని అమ్మిరెడ్డిపల్లిలో పీవైఎల్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

దాడులు అప్రజాస్వామికం : న్యూడెమోక్రసీ

నారాయణపేట రూరల్: టీజేఏసీ చైర్మెన్ కోదండరాం చేపట్టిన అమరుల స్ఫూర్తి యాత్రపై శుక్రవారం జరిగిన దాడి అప్రజాస్వామికమని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ నాయకులు బాలయికాడి యాదగిరి, పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మీలు అన్నారు. శనివారం ఈదాడికి నిరసనగా మండలంలోని కోటకొండలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్, పీవైఎల్, ఇఫ్టూ, పీఓడబ్ల్యు నాయకులు వెంకట్రాములు, ఎ.నర్సింహ, సలీం, రఫీ, ఇస్మాయిల్, ప్రశాంత్, రాజులు పాల్గొన్నారు.

మా రోడ్డును బాగుచేయండి : కావలి నరహరి

ధన్వాడ: మండలంలోని ధన్వాడ నుంచి వయా కంసాన్ పల్లి, ఎంనోన్ పల్లి వరకుగల జడ్పీరోడ్డు అధ్వాన్నంగా మారిందని రోడ్డు మరమ్మత్తుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కావలి నరహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆంజనేయ స్వామికి ఆకు పూజ

ధన్వాడ: శ్రావణ మాసం నాలుగో శనివారం పురస్కరించుకొని ధన్వాడ బీసీ కాలనీ సమీపంలో ఉన్న బురుజు గడ్డ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శనివారం మాజీ ఎంపీటీసీ లంకాల శ్రీనివాస్ గౌడ్ జ్యోతి దంపతులు ఆంజనేయ స్వామికి ఆకుల పూజ నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమాలలో వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఉదయభాను, ఎంపీటీసీ మల్లయ్య, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మేళతాళాలతో 'ఆది హనుమాన్' రథోత్సవం

మరికల్: మరికల్ శివారులో వెలిసిన ఆది హనుమాన్ ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం మూడో శనివారం సందర్భంగా ఆది హనుమాన్ విగ్రహాన్ని మేళతాళాల మధ్య భజనలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగించి, స్వామివారికి జల్దిబిందె నీటితో అభిషేకం, ఆకులపూజ నిర్వహించారు. సాయంత్రం స్వామివారి రథాన్ని లాగారు. కార్యక్రమంలో అర్చకుడు చంద్రశేఖర్, జగదీశ్వర్ స్వామి, ఆలయ కమిటి అధ్యక్షుడు శెట్టి వీరభద్రప్ప, బాల్‌రెడ్డి, సిద్దప్ప, వెంకట్రాములు, ముకుందారెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి కృష్ణ దేవుని జాతర ఉత్సవాలు

ధన్వాడ: మండలంలోని మందిపల్లి పాత తండా కృష్ణ దేవుని ఆలయంలో ఈనెల 14, 15 సోమ, మంగళవారాల్లో కృష్ణ దేవుని జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నామని పూజారి గోపాల్ నాయక్, ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు భాను నాయక్, లింగ్యా నాయక్, మంగ్యా నాయక్, కిషన్ నాయక్ శనివారం ప్రకటనలో తెలిపారు.


ఘనంగా కనకరాయ స్వామి జాతర ఉత్సవాలు

దామరగిద్ద: మండల కేంద్రమైన దామరగిద్దలో వెలసిన కనకరాయ స్వామి జాతర ఉత్సవాలను శనివారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అలంకరణల మధ్య పూజలు, పల్లకిసేవ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా హంద్రికే జగ లింగేశ్వర స్వామి పల్లకి సేవ

నారాయణపేటటౌన్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నున్న గుట్టపై కొలువైన శ్రీ హంద్రికే జగ లింగేశ్వర స్వామి జాతర మహోత్సవాల సందర్భంగా శనివారం పల్లకి ఊరేగింపు మహిళల మంగళ హారతులు, డప్పువాయిద్యాలు, అడుగుల భజన సంకీర్తనల మధ్య పట్టణ పురవీధుల గుండా పల్లకిని ఊరేగించారు.

చైనా వస్తువులను బహిష్కరిద్దాం



పేటలో చైనా సెల్‌ఫోన్ ప్రచార బోర్డుపై నల్లరంగు వేస్తున్న బీజేవైఎం కార్యకర్తలు

బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి

నారాయణపేటటౌన్: చైనా వస్తువులను బహిష్కరించి దేశాన్ని రక్షిద్దామనే నినాదంతో పేట బీజేవైఎం ఆధ్వర్యంలో చైనా దిష్టిబొమ్మను, చైనా సెల్‌ఫోన్ ప్రచార బోర్డుపై నల్లరంగు చల్లి యువకులు వినూత్నంగా నిరసన వ్యక్తంచేశారు. అనంతరం సత్యనారాయణ చౌరస్తాలో చైనా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన బీజేవైఎం నాయకులను అభినందిస్తూ చైనా వస్తువులను బహిష్కరించడం దేశానికి ఎంతో శ్రేయస్కరమని స్వదేశీ వస్తువులనే వాడాలని ఇది ముందుగా గ్రహించిన రాందేవ్ బాబా స్వదేశీ వస్తువులను తయారు చేయించి దేశ ప్రజలకు స్వదేశీ వస్తువులను వాడేలా చేశారన్నారు. మేమందరం ఆగస్టు 15 స్వాంత్రత్యం దినోత్సవం సందర్భంగా చైనా వస్తువులను పూర్తిగా బహిష్కరించేలా సంకల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్ చార్జి ప్రభాకర్ వర్ధన్, విండో అధ్యక్షుడు సత్యయాదవ్, రఘువీర్ యాదవ్, చెన్నారెడ్డి, పోషల్ వినోద్, కౌన్సిలర్లు రఘురామయ్య పాల్గొన్నారు.

యువక మండలి కమిటీ ఎన్నిక

మరికల్: మరికల్ మండల యువక మండలి కమిటీని శనివారం నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామ యువకులు నాపై నమ్మకం ముంచి అధ్యక్ష పదవిని అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి పెద్దలు, యువకుల సహకారంతో ముందుకు సాగుతా మన్నారు.

కనకాద్రి ఆలయంలో పూజలు

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని అభంగాపూర్ పంచాయతీ నెమళ్ళపల్లిలో వెలసిన కనకాద్రి స్వామి దేవాలయంలో శ్రావణ మూడో శనివారం పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలనుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ సునంద, వైస్‌చైర్మెన్ నర్సమ్మ, టీచర్ కన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని ఎక్లాస్‌పూర్ గ్రామ తిమ్మప్ప దేవాలయ ఆవరణలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పమ్మ, జడ్పీటీసీ అరుణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నర్సింహస్వామి ప్రతిష్ఠాపన వేడుకలు

నారాయణపేట: స్థానిక శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో షోడశ బాహూ లక్ష్మీ నర్సింహ స్వామి 94వ ప్రతిష్ఠాపన ఉత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు భజన, పల్లకిసేవ, మహా రథోత్సవం, డోలారోహణం, తదితర కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహాచారీ, రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పేటలో ఘనంగా ఎర్రసత్యం వర్ధంతి

నారాయణపేటటౌన్: పట్టణంలో ముదిరాజ్ యువసేన సంఘం ఆధ్వర్యంలో కే.శే.ఎర్రసత్యం 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు ఓంప్రకాష్, కొణంగేరి హన్మంతు, యువసేన అధ్యక్షుడు సరాఫ్ రాజు, అధ్యక్షుడు ఊట్కూర్ రాజు, పాండు, కార్తీక్, పళ్ల రాజు, చక్రధర్, అంజి, సతీష్, వినోద్, ముదిరాజ్ యువ సేన సభ్యులు పాల్గొన్నారు. కాగా ఆదివారం ఉదయం 10గంటలకు సత్యనారాయణ స్వామి దేవాలయంలో పట్టణ ముదిరాజ్ నూతన కమిటిని ఎన్నుకోనున్నట్లు ముదిరాజ్ నాయకులు తెలిపారు.

15న ఉట్ల వేడుకలు

నారాయణపేట: శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు శ్రీకృష్ణుడికి పూజలు చేయడంవల్ల భక్తులకు మేలు జరుగుతుందనే విశ్వాసంతో భక్తిశ్రద్ధలతో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయాల్లో రాత్రి శ్రీకృష్ణుడి డోలారోహణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పాలతో అర్చనతో కొలుస్తారు. దశ అవతారాల్లో దుష్టశిక్షణ శిష్టరక్షణ కోసం శ్రీకృష్ణ అవతారం ఉద్భవించిందని పురాణాలు కథనాలు పేర్కొంటున్నాయి మంగళవారం నారాయణపేటలో మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగే కృష్ణాష్టమి వేడుకలను ప్రతి సంవత్సరం జరిగేటట్లుగానే ఈసంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వాడవాడల్లో ఉట్ల పండుగను చేసుకుంటారు. ఈ ఉత్సవ వేడుకల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని మిత్ర మండలి సభ్యులు కోరారు. అలాగే లోకాయపల్లి గోపాలస్వామి దేవాలయంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి భజనలు, కృష్ణుని డోలారోహణం, మంగళవారం గోమాతకు ప్రత్యేకపూజలు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.


బ్రహ్మణ్‌వాడి కృష్ణ దేవాలయంలో కొలువైన కృష్ణుడు

గ్రామాల్లో ఘనంగా
జల్దిబిందె ఉత్సవాలు

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని చిన్నజట్రం, బోయిన్‌పల్లి, లక్ష్మీపూర్, అంత్వార్, అప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో శనివారం జల్దిబిందె ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా కృష్ణానది నుంచి తీసుకువచ్చిన నీటిని మేళతాళాలతో గ్రామంలో ఊరేగిస్తూ ఆంజనేయ స్వామి దేవాలయానికి తీసుకువచ్చారు.

రోడ్డు ప్రమాదంలో
యువకుడి మృతి

నారాయణపేటరూరల్: బైక్ ఢీకొట్టిన ఘటనలో పేట మండలం సింగారంకు చెందిన వలస కూలి నర్సింహాగౌడ్(25) మృతి చెందిన సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్థుల కథనం మేరకు సింగారంకు చెందిన నర్సింహాగౌడ్ బిజాపూర్ జిల్లాకు పొట్ట చేతపట్టుకుని వలస వెళ్ళాడు. అక్కడి బబ్లేశ్వర్ తాలూక కర్జోలు గ్రామంలో కంకర మిషన్ లారీ నడిపేవాడు. అయితే గురువారం రాత్రి తన మొబైలను రిచార్జి చేసుకునేందుకు గ్రామంలో నడిచి వెళ్తుండగా వెనుకనుంచి ఓ ద్విచక్ర వాహనం ఢీకొంది. అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు గ్రామస్థుల సహకారంతో శవాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు జరిపారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	గ్రీన్ కార్డ్
బాబా 35 ఎంఎం	ఇదేం దెయ్యం

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	40	బెండకాయ	40
క్యాప్సికమ్	50	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	60	చిక్కుడు	40
పాలకూర	30	బీన్స్	60
క్యాబేజీ	40	క్యారెట్	80
వంకాయ	50	చౌళకాయ	30

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhrajyothy

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690


అంకాలమ్మ కోట వేళ్లే దారిలో సీమల తిప్ప ప్రదేశం

చల్లని తల్లి అంకాలమ్మ

- నల్లమలకు రక్షణగా అమ్మావారిని పూజిస్తారు
- ఇష్టకార్య సిద్ధిగా ప్రసిద్ధి
- అమ్మవారి చల్లని చూపుతో కోరిన కోరికలు నేరవేరుతాయి
- ఇప్పటికి చెంచు మహిళనే అంకాలమ్మ పూజారి

కొల్లాపూర్ రూరల్: నల్లమలలో అటవీ ప్రాంతంలో వెలసిన అంకాలమ్మ అమ్మవారు చల్లని తల్లిగా విరాజిల్లుతోంది. నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన అమ్మవారు శక్తి స్వరూపురాలు అమ్మవారిని దర్శించుకొని ఎలాంటి కార్యం మొదలు పెట్టినా విజయం తప్పక వరిస్తుందని భక్తుల విశ్వాసం. ఆమె ఉగ్ర రూపం దాల్చిందంటే కీడు జరుగుతుందని భక్తుల నమ్మకం. భక్తుల పాలిట కొంగు బంగారం.

మహిమాన్వితురాలు..

మహిమాన్వితురాలు అంకాలమ్మ అమ్మవారు. అంకాలమ్మ కోటకు చారిత్రక ఆధారాలతో పాటు పురాణ కథనాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. పూర్వం దుర్గం అనే గ్రామంలో రైతుల పొలాల్లో రోజు ఓ మహిళ కూలి పనిచేస్తూ సాయంత్రం కూలి ఆశించకుండా వెళ్లిపోయేది. ఆమె గురించి ఆరా తీసేందుకు ఒక రోజు సాయంత్రం ఆమహిళ వెళ్లిన తర్వాత అటు వైపే రైతులు కూడా వెళ్లారు. గట్టుపై మహిళ శక్తి స్వరూపురాలు అయి ఉండగా అమెను చూసిన రైతులు ఆశ్చర్య పోయారు. అమ్మవారితో కూలి చేయించుకున్నామా అంటూ మదన పడ్డారు. అమ్మవారు రైతులతో మాట్లాడుతూ పొలాల్లో సిరులు పండేందుకు పనిచేశాను అన్నారు. ఇక్కడే కొలువుదీరి భక్తుల కోర్కెలు తీర్చుతానని అంకాలమ్మ అమ్మవారు పేర్కొన్నట్లు నానుడి. అమ్మవారికి తూర్పు వీరన్నస్వామి, పడమర దిక్కున బైరీ వీరన్న స్వామి, కోట మైసమ్మలు కొలువుదీరారు.

శిథిలావ్యవస్థకు చేరుతున్న కోట

ఎంతో చరిత్ర కలిగిన అంకాలమ్మ అమ్మవారి ఆలయం, కోట నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. నాడు శత్రువుకు కూడా అంతు చిక్కకుండా రహస్యంగా ఉన్న కోట నేడు దుండగుల చేతిలో ధ్వంసమవుతూ శిథిలావస్థకు చేరుకుంది. ఆలయంలోని విగ్రహాలను ధ్వంసం చేస్తూ గుప్త నిధుల వేట కొనసాగుతోంది. ప్రభుత్వం అంకాలమ్మ కోటపై దృష్టి సారిస్తే మంచి పర్యాటక కేంద్రంగా విరాజిల్లేందుకు అవకాశం ఉంది.

అద్భుతమైన అంకాలమ్మ కోట

క్రీ.శ 16వ శతాబ్దంలో చాళిక్యులు అత్యంత దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఎంచుకొని కోటను నిర్మించారు. 600 అడుగుల ఎత్తులో ఉండే సైనిక స్థావరానికి చేరుకోవాలంటే చాలా కష్టసాధ్యమైన పని. కోట చుట్టూ ఎత్తైన గోడలు నిర్మించి కందకాలను తవ్వించారు. సైనిక స్థావరంతో పాటు రాజులు వేటకు వచ్చినప్పుడు ఇక్కడ సేద తీరడంతో పాటు ఇక్కడి అమ్మావారిని దర్శించుకొని కార్యం మొదలు పెట్టేవారట. అంకాలమ్మ కోట అందాలు కుడా చాలా అద్భుతంగా ఉంటాయి.

మహిమ కలిగిన క్షేత్రం

నల్లమల అటవీ ప్రాంతంలో వెలసీన అంకాలమ్మ క్షేత్రం మహిమ కలిగిన ప్రాంతమని భక్తులు నమ్ముతారు. తీర ప్రాంతం వెంట ఉన్న చెంచులకు ఆరాధ్య దైవం అంకాలమ్మ. అమ్మవారికి పూజలు చేసే అర్చకులు నేటికీ చెంచు మహిళలే. అటవీ ప్రాంతంలోని యేటిలో చేపలు పట్టేటప్పుడు అమ్మవారిని మనస్సులో తలచుకొని పనులను మొదలు పెడుతారు. చెంచులే కాక కృష్ణా నదీతీర ప్రాంతాల ప్రజలు కుడా అమ్మవారిని దర్శించుకుంటారు. ప్రతి మంగళ, శుక్రవారం అంకాలమ్మ కోట వద్ద భక్తులు మొక్కులు చెల్లిస్తుంటారు. అమ్మవారి వద్ద జంతు బలులు జరిగినా ఇష్టపూర్వకంగా కుడుములను, బెల్లం అన్నంను నైవేద్యంగా సమర్పిస్తారు. అమ్మావారి వద్ద కోరిన కోరికలు నేరవేరిన వెంటనే అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడంలో భక్తులు ఆలస్యం చేయరు. నిర్లక్ష్యం వహిస్తే అమ్మవారి ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని భక్తుల విశ్వాసం.


అంకాలమ్మ కోటకు వెళ్లే దారిలో ప్రకృతి సుందరమైన అందాలు

ఇక్కడ ఉన్న కోనేరు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎతైన ప్రాం తంలో కోనేరు ఉన్నా నీటి ఊట తగ్గదు. కోనేరులో నంది విగ్రహం ఉంటుంది. ఆలయ సమీపంలో అంజనేయ స్వామి కుడా కోలువు దీరాడు. అంకాలమ్మ కోటకు వెళ్లాంటే కాలికి పని చేప్పవల్సిందే రోడ్డు మార్గం లేకపోవడంతో చాల జాగ్రత్తగా వెళ్లవాల్సి ఉంటుంది.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి



అంకాలమ్మ కోట పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి. ప్రతి మంగళ, శుక్రవారాల్లో అంకాలమ్మకు ప్రత్యేక పూజలు జరుగుతుంటాయి. ప్రకృతి సోయగాలతో పాటు కృష్ణా తీర అందాల మధ్య ఉన్న అమరగిరి అందాలను వీక్షిస్తూ అంకాలమ్మకు చేరుకోవచ్చు. బోటు ప్రయాణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. అంకాలమ్మ కోటకు వెళ్లేందుకు మెట్ల నిర్మాణం చేసీ అంకాలమ్మ కోట చరిత్రను మరింత వెలుగులోకి వచ్చే విధంగా కృషి చేయాలి.

- నిమ్మల నరసింహ, సర్పంచ్

సుందరం.. కృష్ణా నదీ తీర ప్రాంతం



కొల్లాపూర్ కృష్ణానదీ తీర ప్రాంతం చాల సుందరంగా ఉంటుంది. కొల్లాపూర్ తీర ప్రాంతం వెంట చాల పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. అంకాల మ్మ కోటకు బోటు ప్రాయాణం చాల ఆహ్లాదకరంగా ఉంటుంది. స్వరాష్ట్రంలో కొల్లాపూర్ ముఖ్యంగా పర్యాటకంగా అభివృద్ధి చెందుతోంది.

- సురేందర్ రావు కొల్లాపూర్

కృష్ణా జలాల్లో సింహభాగం కేటాయించాలి

జనాభా, భూమి, వర్షపాత రహిత ప్రాంతాల ఆధారంగా కేటాయింపులుండాలి

కృష్ణానదీ జలాల్లో సహజమైన హక్కు కోసం పాలమూరు ప్రాంతంలో చర్చ మొదలైంది. కృష్ణా పరివాహక ప్రాంతమైనప్పటికీ జలాల కేటాయింపులు, వినియోగంలో పాలమూరుకు దక్కాల్సిన వాటా దక్కలేదనే అసంతృప్తి వెల్లడవుతోంది. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తెలంగాణకు చేసే కేటాయింపుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకే ప్రాధాన్యం ఇవ్వాలనే వాదన బలపడుతోంది. కృష్ణా జలాలే ఆధారమైన జిల్లాకు గత ప్రభుత్వాల హయాంలో వినియోగం జరగలేదని, దీంతో సమైక్య రాష్ట్రంలో పాలమూరు జిల్లా కరువు, వలసలకు కేంద్రంగా మారి వెనుకబడిన ప్రాంతంగా మిగిలిందని ఆవేదన వ్యక్తమౌతోంది. ఈ వెనుకబాటును పోగొట్టేందుకే స్వరాష్ట్ర ఉద్యమంలో పాలమూరు జిల్లా యావత్తు కృష్ణా జలాల ఆధారిత ప్రాజెక్టులను కూడా అంశంగా చేసి, పోరులో పాల్గొన్నారనే అభిప్రాయాన్ని పాలమూరు అధ్యయన వేదిక, జిల్లా జేఏసీ తదితర ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి.

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి: ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు కృష్ణా జలాల్లో దక్కాల్సిన సహజ వాటాను స్వరాష్ట్రంలోనైనా సాధించేందుకు జిల్లాలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, ఉద్యమ సంఘాలు కలిసిరావాలనే ఆకాంక్ష బలపడుతోంది. ప్రధానంగా త్వరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కృష్ణా జలాల కేటాయింపుల విషయంలో బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ నుంచి స్పష్టత రానుంది. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు తగిన వాటా దక్కేలా ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేలా కార్యాచరణ అమలు చేసే లక్ష్యంతో పాలమూరు అధ్యయన వేదిక, జేఏసీ లాంటి ప్రజా సంఘాలు ముందుకు వస్తున్నాయి.

కృష్ణా నదీ జలాల కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి వచ్చే నీటి వాటాలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి ప్రాంతాలకే అధిక భాగం కేటాయించాలనే డిమాండ్ రోజురోజుకు బలపడు తోంది. వంద శాతం కృష్ణా పరివాహక ప్రాంతాల అయినప్పటికీ అదే స్థాయిలో ఇక్కడ నీటి వినియోగం జరగలేదనే ఆవేదన వెల్లడవుతోంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంత మేధావులు, అధ్యయన కారులు జలాల కేటాయింపుల్లో ఈ ప్రాంతాలకు ప్రాధాన్యమివ్వాలని కోరుతున్నారు. ప్రాజెక్టుల వారీగా కాకుండా జనాభా, పేదరికం, వర్షపాతం, భూమిని ఆధారంగా చేసుకొని నీటి పంపకాలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కృష్ణా జలాల ఆధారంగా నల్లగొండ జిల్లాలో దాదాపు సగభాగం ఇప్పటికే నాగార్జునసాగర్, ఏఎమ్మార్పీల ద్వారా సాగునీరు, తాగునీరు అందుతోందని చెబుతున్నారు. గోదావరి జలాలతో తుంగతుర్తి, సూర్యాపేటలకు నీరందిస్తామని తాజాగా రాష్ట్ర ప్రభుత్వమే చెబుతుందని, ఈ పరిస్థితుల్లో మహబూబ్‌నగర్-రంగారెడ్డి జిల్లాలకు దక్కాల్సిన కృష్ణా జలాలను డిండి ద్వారా తిరిగి నల్లగొండకే తీసుకెళ్లడం సరికాదనే వాదన వినిపిస్తున్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలోని ప్రతి ఎకరాకూ కృష్ణా జలాలతో సాగు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు ప్రభుత్వం వాటాలను కేటాయించాలనే డిమాండ్‌ని బలపరుస్తున్నారు. ఈ విషయమై ఈ రెండు ప్రాంతాల్లోని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, మేధావులు, అధ్యయనకారులు కలిసిరావాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పాలమూరు-రంగారెడ్డిని రెండు భాగాలుగా చేపట్టాలనే సూచన

మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని దాదాపు 10 లక్షల ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కూడా రెండు భాగాలుగా చేపట్టాలనే డిమాండ్ ఇటీవల ఊపందుకుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో రిటైర్డ్ ఇంజనీర్లు ప్రతిపాదించిన జూరాల ఆధారిత పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డిజైన్‌ను మార్చి, తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం ఆధారిత ఎత్తిపోతల పథకంగా చేసిన విషయం తెలిసిందే. ఈ డిజైన్ మార్చినప్పటి నుంచే మహబూబ్‌నగర్‌లో ప్రతిపక్ష, ప్రజా సంఘాల నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ప్రభుత్వం రూపొందించిన డిజైన్ మార్చాల్సిన అవసరం లేకుండా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా చేపట్టాలనే డిమాండ్ జిల్లాలో ఊపందుకుంటోంది. ఒకవైపు ప్రభుత్వం చేపట్టిన శ్రీశైలం ఆధారిత ఎత్తిపోతల పథకాన్ని కొనసాగిస్తూనే... జూరాల బ్యాక్ వాటర్ ఆధారంగా కూడా ఇంకో నీటిని సేకరించి మరో దశ ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ వస్తోంది. జూరాల బ్యాక్‌వాటర్ ఆధారిత పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఉమ్మడి రాష్ట్రంలోనే అనుమతులున్నాయని, దీని కి కొత్తగా అనుమతులు పొందాల్సిన అవసరం లేదని చెబు తున్నారు. దీంతో పాటు కొడంగల్, నారాయణపేట, మక్తల్ నియోజక వర్గాలకు సాగునీరం దించే మరో ఎత్తిపోతల పథకానికి కూడా ఉమ్మడి రాష్ట్రంలోనే అనుమతులున్నాయని, దీన్ని కూడా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పక్కనబెట్టారనే విమర్శలు వస్తున్నాయి.




14న విస్తృత రౌండ్‌టేబుల్ సమావేశం

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తి, కృష్ణా జలాల కేటాయింపుల్లో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన వాటా దక్కాలనే అంశాలతో పాలమూరు అధ్యయన వేదిక, తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14న విస్తృత రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ లో జరిగే ఈ సమావేశానికి ప్రొఫెసర్ హరగోపాల్ అధ్యక్షత వహిస్తారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన, ప్రస్తుతం జిల్లాల వారీగా ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిపక్ష లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, డీసీసీబీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీల నియోజకవర్గాల బాధ్యులు పాల్గొనాలని కోరారు. విస్తృత రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా పై అంశాలపై చర్చించి అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

SUNDAY SPECIAL ఆదివారం ప్రత్యేకం


పెట్రోల్ పోస్తున్న ఖైదీ


పెట్రోల్‌బంక్

- పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న జీవిత ఖైదీలు
- క్షణికావేశంలో తప్పు చేశాం
- జైలు జీవితం పాఠాలు నేర్పింది
- శిక్ష కన్నా కుటుంబానికి దూరమయ్యామన్న బాధే నరకం
- అవకాశం ఇస్తే మారిన మనుషుల్లా బతుకుతాం
- సంస్కరణల పేరిట ఖైదీలకు ఉపాధి అవకాశాలు

చీకటి నుంచి వెలుగుల్లోకి

మహబూబ్‌నగర్: తెలిసి ఎవరూ తప్పులు చేయరు. కుటుంబాలకు దూరంగా జైలు జీవితం అనుభవించాలనీ కోరుకోరు. పరిస్థితుల ప్రభావం, ఆవేశంలో తీసుకున్న నిర్ణయాలు మనిషిని నేరస్థుడిని చేస్తాయి. నేరం చేసిన వారు తప్పు తెలుసుకుని మారిన మనషుల్లా బతికితే సమాజం హర్షిస్తుంది. హత్య కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఎందరో చేసిన తప్పు తెలుసుకుని పశ్చాతాపపడుతుంటారు. అందుకే జైళ్ల శాఖ తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగంగా శిక్ష పొందుతున్న ఖైదీలు, శిక్ష అనుభవించి విడుదలైన ఖైదీలలో మార్పు కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్న పాలమూరుకు చెందిన పలువురు జీవిత ఖైదీలు చీకటి తెరల నుంచి బయట ప్రపంచంలోకి వచ్చి, పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్నారు. ఏడాదిగా అక్కడ పనిచేస్తూ, మారిన మనుషుల్లా బతుకుతున్నారు. వివిధ నేరాల కింద జీవిత ఖైదు పడి, చెర్లపల్లి జైలులో శిక్ష అనుభవిస్తున్న 11 మంది ఖైదీలు, శిక్ష అనుభవించి విడుదలైన మరో నలుగురు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జైళ్లశాఖ ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్నారు. ఈ 15 మంది 3 షిఫ్టులలో (రోజూ 8 గంటలు) విధులు నిర్వర్తిస్తున్నారు. డ్యూటీ టైమ్‌లో పెట్రోల్ బంక్‌లో పనిచేస్తూ, ఆ తరువాత జిల్లా జైలుకు వెళతారు. అక్కడే భోజనం చేస్తారు. వీరంతా 6 నుంచి 10 ఏళ్ల శిక్షను అనుభవిస్తున్నారు. చెర్లపల్లిలో జైలు జీవితం అనుభవిస్తున్న వారి సత్ప్రవర్తన, కుటుంబ సభ్యులు తరచు వారి కోసం వచ్చి పోవడం, కుటంబంతో ఉన్న అనుబంధం వల్ల బయటకు వచ్చినా నేరం చేయరన్న నమ్మకంతో ఎంపిక చేసిన కొందరిని పెట్రోల్ బంక్‌లలో నియమిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వారిలో మురళి అనే డెకాయిట్ కూడా ఉన్నాడు. తరచూ దారి దోపిడీలు చేసి జైలుకు రావడం ఇతని అలవాటు. శిక్ష పూర్తి చేసుకుని విడుదలైన అనంతరం ఏడాది కాలంగా పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. మళ్లీ నేరాల జోలికి వెళ్లకుండా బంక్‌లో క్రమశిక్షణతో పనిచేస్తున్నాడు. శిక్ష అనుభవించి విడుదలైన ఖైదీలకు నెలకు రూ.9 వేలు, శిక్ష పొందుతున్న వారికి రూ.3 వేలు నెలకు చెల్లిస్తున్నారు.

బాహ్య ప్రపంచంలోకి

నాలుగు గోడల మధ్య గడపాల్సిన వీరిని జనంలోకి తీసుకొచ్చి, ఉపాధి కల్పించడం వల్ల ఆ ఖైదీల్లో స్పష్టమైన మార్పు వస్తోంది. చేసిన తప్పుకు శిక్ష కాలంలోనే మారేందుకు జైళ్లశాఖ ఉపాధి కల్పిస్తుండడం, జన జీవన స్రవంతిలోకి తేవడం, కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తుండడంతో ఖైదీలలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాము మారడమే కాకుండా తమలా క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకుని జైలు పాలు కావద్దని సూచిస్తున్నారు. సత్ప్రవర్తన ఖైదీల విడుదలకు ప్రభుత్వం జీఓ ఇస్తే మారిన మనుషుల్లా మనుషుల మధ్య బతకాలని కోరుకుంటున్నారు.

అత్యాచారం కేసు మోపారు



- నిరంజన్, తెల్కపల్లి : లారీ డ్రైవర్‌గా పనిచేసే నాపై కొందరు అత్యాచారం కేసును అక్రమంగా మోపి, జైలుకు పంపించారు. 2008లో కేసు నమోదు కాగా, 10 ఏళ్ల జైలు శిక్ష పడింది. జైలు జీవితం నరకంలా ఉంది. అందరికి దూరంగా నాలుగు గోడల మధ్య మగ్గిపోవాల్సి వస్తుంది.

పిల్లల జీవితం నాశనమైంది



- తిరుపతయ్య, అమ్రాబాద్: 2002లో భార్య కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని చనిపోయింది. అప్పటి మాకు తొమ్మిదేళ్ల కొడుకు, ఎనిమిదేళ్ల కూతురు ఉన్నారు. నేను జైలుకు వెళ్లడంతో వారి చదువులు ఆగిపోయాయి. వారి జీవితం నాశనమైంది. ఎన్నో బాధలు అనుభవించారు. ఆ బాధలు వినేకన్నా చనిపోయినా బాగుండేదనిపిస్తుంది. బాధపడని రోజంటూ లేదు. జైలుశాఖ పుణ్యమా అని జైలు నుంచి బయటకు వచ్చి బతుకుతున్నాం.

శిక్ష ముగిశాక కొత్త జీవితం గడుపుతా



- శంకర్, కొత్తూర్ : పెళ్లైన ఏడాదికే భార్యతో గొడవ జరిగింది. ఆమెను కొట్టడంతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. నాపై కేసు పెట్టి జైలుకు పంపారు. 2008లో కేసు కాగా, 2009లో జీవితఖైదు విధించారు. చేసిన తప్పుకు రోజూ శిక్ష అనుభవిస్తున్నా. తప్పు సరిదిద్దుకునే అవకాశం లేకుండా పోయింది. జైలు నుంచి విడుదలైతే మారిన మనిషిలా కొత్త జీవితం గడుపుతా. మళ్లీ తప్పులు చేయకుండా బాధ్యతగా జీవిస్తా.

తప్పు తెలుసుకున్నా



- సత్యనారాయణ, అచ్చంపేట : కుటుంబ కలహాల వల్ల విడాకులు ఇచ్చిన అనంతరం భార్య చనిపోయింది. అయినా నేనే కొట్టి చంపానని కేసు పెట్టారు. 2011లో జీవిత ఖైదు పడింది. తాపి మేస్త్రి పని చేసి జీవనం గడిపే తాను జైలుకు వస్తానని అనుకోలేదు. తప్పు తెలుసుకున్నా. జైలు జీవితంతో మాలో మార్పు వచ్చింది.



నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే

కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్

నారాయణపేట: మన రోజువారి పనుల్లో చేతుల పాత్ర ఎంతో కీలకం. ఐతే కొందరు పుట్టుకతోనే చేతిరాతలో దిట్టాలుగా రాణిస్తుండగా మరి కొందరు ప్రమాదాల్లో చిక్కుకొని కుడిచేతు పనిచేయక ఎడమ చేతితోనే అన్నింట్లో రాణిస్తున్నారు. నేడు లెఫ్ట్ హ్యాండ్ డేను పురస్కరించుకొని ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం. చేతుల పాత్రలో కుడిచేతినే మంగళ ప్రదంగా కొందరు భావిస్తుంటారు. ప్రధానంగా డబ్బు, బంగారం, మొదలగు ముఖ్యమైన వ స్తువులను ఇతరులకు ఇచ్చేటప్పుడు పొరపాటున ఎడమ చేతిని ఉపయోగించినా పెద్దలు మందలించడం చూస్తుంటాం. రాత విషయానికి వస్తే అక్షరాభ్యాసం నాడే గురువులు చిన్నారికి కుడిచేతిని పట్టుకొని అక్షరాలు దిద్దిస్తుంటారు. ఇలాంటి ప్రత్యేకత కుడిచేతికి ఉన్నప్పటికి ఇటీవల ఎడమ చేతివాటం వాళ్లకు ప్రత్యేకత వచ్చింది. కొంతమంది ఐతే కుడిచేతి వారికంటే అందమైన గుండ్రటి అక్షరాలతో చేతిరాతతో ఆకట్టుకుంటున్నారు. ఎడమచేతి వాడకం దారులు ఎందరో ప్రముఖులు ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ , క్రికెట్ ప్లేయర్లు గంగూలి, మాజీ గవర్నర్ రంగ రాజన్ తదితరులు ఎందరో ఎడమ చేతి వాటం కల్గినవారు ఉన్నారు.

1990లో యూకేలో క్లబ్ ఏర్పాటు..

ఎడమ చేతి వాటస్తుల క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసి వీరు తయారు చేయాల్సిన వస్తువుల గురించి అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా గల సభ్యులతో బలోపేత మైంది. ఎడమ చేతి వాటస్తులకు సంబందించి అన్నీ రకాలుగా సలహాలు ఇచ్చే కేంద్రాలు ఏర్పాటయ్యాయి. మొదటి సారిగా 1992 ఆగస్టు, 13న లెఫ్ట్ హ్యాండర్స్ క్లబ్ అంతర్జాతీయ లెఫ్ట్ హ్యాండర్స్ డేను జరుపు కోవడం ఆరంభించింది. ఏటేటా ఎడమ చేతి వాటస్తుల వార్షికోత్సవాలను జరుపుకుంటూ ఈ ఎడమ చేతి వాటంకు గల ప్రయోజనాలు, లోపాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలనే సదుద్దేశ్యంతోనే ప్రపంచ వ్యాప్తంగా జాతీయ దినోత్సవంగా జరుపు కుంటున్నారు. మహారాష్ట్రాలోని పూణాలో వామ హస్తీయుల సంఘం ఉంది. ఈ సంఘం అంచనాల ప్రకారం ప్రపంచలో పది శాతం మంది ఎడమ చేతివాటం ఉన్నట్లు గుర్తించింది. ఎంతో మంది ఎడమ చేతి వారు ఉద్యోగాల్లో కూడా రాణిస్తున్నారు. ఎడమ చేతితో వేగంగా రాయడంతో పాటు అక్షరాలు గుండ్రంగా ఉండడం ఏ పనులు చేసినా పెద్ద తేడా ఉండదని అంటున్నారు.


పుట్టుకతోనే ఎడమ చేతి రాత..



పుట్టుకతోనే ఎడమ చేతితో రాయడం అలవాటుగా మారింది. నేను నా చిన్నతనం నుంచి ఎడమ చేతి తోనే రాస్తున్నాను. 1987లో ఆర్టీసీ సంస్థలో ఉద్యోగం వచ్చింది. మాది అడ్డాకుల మండలం పొన్నాల స్వగ్రామం. ఉద్యోగ రిత్యా గత రెండేళ్లుగా పేట ఆర్టీసీ డిపోలో ఏడీసీ కంట్రోలర్‌గా విధులు నిర్వహిస్తున్నా.

- మహ్మద్ పాషా, ఏడీసీ కంట్రోలర్, నారాయణపేట, ఆర్టీసీ డిపో

5వ తరగతి నుంచే ..



నేను ఐదో తరగతి నుంచి ఎడమ చేతితో రాయడానికి శ్రీకారం చుట్టా. అంతకు ముందు కుడి చేతితోనే రాసేవాడ్ని. పట్టణంలో పీర్ల పండుగ సందర్భంగా ఉట్కూర్ మస్జీద్ దగ్గర ప్రమాద వశాత్తు తోపులాటలో గుంతలో పడడంతో కుడిచే యి ఫ్యాక్చర్ అయి పని చేయక పోవడంతో ఎడమ చేతి వినియోగంతో రాణిస్తున్నా. ప్రస్తుతం వ్యాపారంలో రాణిస్తున్నా.

- బత్తుల సంతోష్, చిరు వ్యాపారి, నారాయణపేట

ఎడమే బాగుంది..



జిల్లా కేంద్రంలోని డిల్లీ ఒలంపియాడ్ స్కూల్ లో 4వ తరగతి చదువుతున్న డి. సంజయ్ కుమార్ ఎడమచే తితోనే అందంగా రాస్తున్నాడు. ఆ విద్యార్థి మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఎందుకో ఏమో తెలియదు ఎడమ చేతితో రాయటం అలవాటు అయిందని చెబుతున్నాడు. కుడిచేయితో రాయటానికి ప్రయత్నించినప్పటికీ ఎడమ చేతితో రాయటమే బాగుందని చెబుతున్నాడు.

- డి.సంజయ్‌కుమార్, 4వ తరగతి, డిల్లీ ఒలంపియాడ్ స్కూల్, పాలమూరు

అందరిలాగే మర్కులు సాధించా..



కుడి చేతితో రాసే వారికంటే ఎడమ చేతితో రాసినకూడా రాతలో ఎలాంటి మార్పులు లేదు. అందుకే కుడిచేతితో రాసినా, ఎడమ చేతితో రాసి నా ఓడిపోలేదు.చిన్న నాటి నుంచి ఎడమ చేతితో రాయడం అలవాటుగా మారింది. మా స్నేహితు లు కుడిచేతితో రాయడాన్ని చూసి నేను ప్రయ త్నించినా అక్షరాలు రాయడానికి తడబడాల్సి వచ్చింది. ఇటీవల ఇంటర్‌లో మొదటిసంవత్సరం ఎంపీసీలో అందరి లాగే 440 మార్కులు సాధించా.

- రవి వర్మ, ప్రతిభ కళాశాల, నారాయణపేట

చిన్నప్పటి నుంచి అలవాటు



నేను చిన్న నాటినుంచి ఏ పనిచేసినా ఎడమ చేతితో చేయడం అలవాటుగామారింది. ఏదైనా బరువు వస్తువులు లేపాలన్నా ఎడమ చేతిని వాడుతా. రాయడం సైతం ఎడమ చేతితోనే రాస్తున్నా. కళాశాలలో బోధించే సమయంలో, బోర్డుపై రాసే సమయంలోనే ఎడమ చేతితోనే రాస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తా.

- రాఘవేంద్ర, అధ్యాపకులు, ప్రతిభ కళాశాల, నారాయణపేట

చిన్ననాటి నుంచి అలవాటు



ఎడమచేతితో రాయడం చిన్ననాటి నుంచే అలవాటయ్యింది. అలా రాస్తుంటేనే బాగారాసేవాడినంట. అందుకనుగుణంగా ఎడమచేతితో రాసేవిధంగా మా తల్లిదండ్రులు ప్రోత్సహించారు. పలు పర్యాయాలు కుడి చేతితో రాసేందుకు ప్రయత్నించా, సరిగ్గా రాయలేక పోయా. నోటుపుస్తకాలు రాసుకోవడంతో పాటు, ఎడమ చేతితోనే పరీక్షలు రాస్తున్నాను.

- హేమంత్‌కుమార్, 10వ తరగతి జడ్చర్ల

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



కాంక్రీట్

నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం



పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్క్ స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.



ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్క్ స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్క్ తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

జంతర్‌మంతర్

1. కాప్రారం ....
2. ఆయలం ....
3. కరంర్పూ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ....
2. YRAE ....
3. TECU ....


పదాలు కనుక్కోండి

APRIL
WORD SEARCH

a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS
showers
underground
daffodil
tulip
bloom
taurus
diamond
earth
easter
passover
fool

బొమ్మ గీయండి




దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?
బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.
టీచర్ : !!!!!!!!

చుక్కలు కలపండి



చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్ , బంగ్లాదేశ్ , భూటాన్ , శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్ గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ , వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫేల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్ కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫేల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్ కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్ లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్ షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్ షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్ కు చెందిన షకీబుల్ హసన్ ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటి యాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

- స్టెయిన్ లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ఫెజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

- పాలిమర్
- ఎఐఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్‌ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు


How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these
2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these
3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour
4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these
5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question. Pie-chart show the percentage distribution of number of students who likes different subject

Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these
7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these
8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these
9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above
10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these
11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and the second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10 : 15 AM (2) 02 : 30 PM (3) 11 : 30 AM
(4) 01 : 45 PM (5) 01 : 35 PM
12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m
13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170
14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively. If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours

Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600 \times \frac{34481}{160000} = ₹344.81$

$S.I = \frac{1600\times2\times10}{100} = ₹320$

∴ Required difference

= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.

Alka is 25% efficient than Nisha

So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.

Let Alka x days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20}+\frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5\times\frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.

∴ Time = 1 hour

4. (4) Here, $\frac{Wheat}{Oil} = \frac{4}{9}$

$\frac{Oil}{Tea} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{Tea}{Coffee} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee

= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168} \times 20 \times 2.5 = ₹12.5$

5. (5) Required probality

$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6\times24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics

$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414}\times100\right)\%$

= 57.48% ≈ 57%

7. (2) Required total

$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$

$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference

= 792 – 450 = 342

9. (5) Required ratio

= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$

∴ Required total

= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours

Distance travelled by first train

$= 150t$ km

Distance travelled by second train

$= 200(t-3)$ km

ATQ,

Total distance covered = 2375 km

$\Rightarrow 150t + 200(t-3) = 2375$

$\Rightarrow 350t = 2375 + 600$

$\Rightarrow 350t = 2975$

$\Rightarrow t = 8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours

= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell

$= 2\pi r = \pi d$

The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.

∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.

∴ Distance covered in one revolution should be doubled.

∴ New diameter of wheel should be 2 × 0.7

= 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000

Discount given = 5% on M.P

∴ S. P $= 50000 \times \frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47,500 \times \frac{85}{100} = ₹40,375$

and additional discount for cash payment

$= 40,375 \times \frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6}+\frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10}+\frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4 + \frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్ & ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

పరీక్ష ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు

గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18

ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7

క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 2.15,6.15,9.15

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX M.P. Mall 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కొంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.15,4.15,7.15,10.15
PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45
PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30
PVR FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40
INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15
INOX M.P. Mall Kachiguda ఎ/సి - 10.10,4.05,10.00
BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40
ASIAN SPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30
ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40
ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20
Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20
MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00
ASIAN CINEMAS శ్రీరంగాపురం - మహబూబ్‌నగర్ 10.40,1.30,7.20,10.35
GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30
SVC - కరీంనగర్ 11.00,7.45,10.40
SD CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30
సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30
శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

నందివడ్డెమాన్ వాసికి స్వైన్‌ఫ్లూ

నందివడ్డెమాన్ (బిజినేపల్లి) : నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్ గ్రామానికి చెందిన కసరి కుర్మయ్య(60)కు స్వైన్‌ఫ్లూ సోకినట్లు వైద్యుడు దశరథం తెలిపారు. వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కుర్మయ్య శనివారం నాగర్ కర్నూల్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. వైద్యులు పరీక్షలు జరిపిన అనంతరం కుర్మయ్యను హైదరాబాద్‌కు రెఫర్ చేశారు. అక్కడ కిమ్స్ హాస్పిటల్‌లో పరీక్షలు నిర్వహించిన వైద్యులు కుర్మయ్యకు స్వైన్‌ఫ్లూ సోకినట్లు నిర్ధారించి చికిత్సలు అందిస్తున్నారు. దీంతో నందివడ్డెమాన్ గ్రామంలో వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్థులకు వివిధ పరీక్షలు చేపట్టారు.



స్వైన్‌ఫ్లూ సోకిన కుర్మయ్య



సెమినార్‌లో మాట్లాడుతున్న టి.సాగర్

రైతుల ఉసురు తీస్తున్న పాలకులు

- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్

పాలమూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాజ్యమేలుతున్న పాలకులు రైతుల ఉసురు తీస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్ విమర్శించారు. శనివారం జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ హాల్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఆహారభద్రత - వ్యవసాయ సంక్షోభం' అనే అంశంపై ఆయన మాట్లాడుతూ దేశంలో ఉత్పత్తి అవుతున్న ఆహారధాన్యాలతో ఆరుకోట్ల టన్నుల లోటు ఉందని దాని గురించి ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. గత ఎన్నికల ముందు మోదీ.. తాము అధికారంలోకి వస్తే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి, వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి రూపాయి ఖర్చు అయితే రూపాయిన్నర గిట్టుబాటు ధరగా నిర్ణయించి రైతుని ఆదుకుంటామని హామీ ఇచ్చి నేడు ఆ ఊసే ఎత్తడంలేదన్నారు. రాష్ట్రంలో ఎకరాకు రూ.7వేలు నష్టం వస్తే కేసీఆర్ రూ.4వేలు మాత్రమే ప్రకటించారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్.మధు, రాంమోహన్ , రాజేంద్ర కుమార్,రవి, కిష్టయ్య, రవి, కృష్ణయ్య, స్టడీ కన్వీనర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

16న రైతాంగ సమస్యలపై ఆందోళన

రైతాంగ సమస్యలపై ఆగస్టు 16న దేశంలో నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు పిలుపునిచ్చామని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతుపెట్టిన పెట్టుబడికి కలిపి మద్దతు ధరను నిర్ణయించాలన్నారు. ప్రైవేటు అప్పులతో సహా, రైతుల అన్ని రకాల అప్పులను మాఫీ చేయాలన్నారు. బలవంతపు భూసేకరణను ఆపాలని డిమాండ్ చేశారు.

రాజకీయ అంటరానితనం పోవాలి

- నిజాంను మరిపిస్తున్న కేసీఆర్..
- ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్

పాలమూరు: రాష్ట్రంలో రాజకీయ అంటరానితనాన్ని రూపుమాపేందుకు బీసీలు ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశమందిరంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కుర్మయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన టీ-మాస్ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. దగాపడిన తెలంగాణలో 12ఏళ్లు ఉద్యమంచేసి రాష్ట్రం సాధిస్తే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదన్నారు. "నేను నేనుగా ఉన్నంత కాలం నీ చెప్పుకింద మట్టిని.. నేను మేముగా మారినమంటే నెత్తిమీద కుంపటి' అనే విషయాన్ని కేసీఆర్‌కు బీసీలు అర్థం చేయించాలన్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ సీట్లు ఉంటే 58శాతం ఉన్న బీసీల్లో కేవలం 19 మాత్రమే ఎమ్మెల్యేలు ఎందుకు ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. తొలి తెలంగాణ అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి జూలై 4న 271 సంఘాలతో టీ-మాస్(తెలంగాణ మాస్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఫోరమ్)ఏర్పాటు చేశామన్నారు. పిడికెడు మంది దొంగలచేతిలో తెలంగాణ పెట్టినందుకు బాధగా ఉందన్నారు. ఆలస్యమైనప్పటికీ అవసరాన్ని గుర్తించి.. నిజాం పాలనను మరిపించి నియంతృత్వ పాలన సాగిస్తున్న కేసీఆర్‌ను ఇంటికి పంపాలన్నారు. టీ-మాస్ రాజకీయ పార్టీలకు అతీతంగా ఏర్పడింది.. అదేవిధంగా ఉద్యమం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాతుకుపోయిన రాజకీయ అంటరానితనాన్ని అంతమొందించాలన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో 3వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుకోవటం ఉద్యమకారులందరికి తీరని బాధని మిగిల్చిందన్నారు. కేసీఆర్ మిషన్ భగీరథతో ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టర్లు లాభం చేకూరుస్తున్నాడన్నారు. ప్రభుత్వం ఉద్యమ ట్యాగ్‌లైన్ ను మరిచిపోవటం అమానుషమన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యమం సాగితే నియామకాలు లేక నిరుద్యోగులు వీధుల్లోకి వస్తే మాట్లాడే స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు లేకుండా ధర్నాచౌక్‌ను ఎత్తివేసిన ప్రభుత్వం ఇదొక్కటేనన్నారు. అనంతరం టీ-మాస్ రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, జలజం సత్యనారాయణ, హాజమ్మ, వి.కురుమూర్తి, దాస్ రాంనాయక్, న్యాయవాది వినోద్, వడ్డేమాన్ బాలపీరు, గులాంగౌస్, సింగిరెడ్డి పరమేశ్వర్, కంచిమిలక్ష్మణ్, విజయ్ కుమార్, రాయికంటి రాందాసు, నడిమింటి శ్రీనివాసులు, కృష్ణయ్యలు ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖులతో పాటు, 206 సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్

అంబరాన్నంటిన తీజ్

- నల్లమల తండాల్లో వైభవంగా ఉత్సవాలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు

అచ్చంపేట: శ్రావణ మాసంలో జరుపుకునే పండుగల్లో తీజ్ ముఖ్యమైనది. గిరిజన తండాల్లో 9 రోజుల పాటు ఈ తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అచ్చంపేట డివిజన్ పరిధిలో అధికంగా ఉండే గిరిజన తండాల్లో ఈ మాసం మొత్తం సందడి నెలకొంటుంది. శనివారం అచ్చంపేట మండలం బుడ్డతండా, కిష్టతండాల్లో తీజ్ ఉత్సవాలను గిరిజనులు జరుపుకున్నారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, టీడీపీ అచ్చంపేట ఇన్ చార్జి చారకొండ వెంకటేష్ బుడ్డ తండాలో జరిగిన ఉత్సవాలలో పాల్గొన్నారు. తీజ్ బుట్టలతో గిరిజన బాలికలు ఊరేగింపు నిర్వహించారు. వివిధ వేషధారణలలో కళాకారులు సందడి చేశారు. మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ విల్లంబును చేబూని ఆకర్షణగా నిలిచారు. కిష్టతండాలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న బొమ్మన్‌పల్లి సర్పంచ్ బోట్కనాయక్ గిరిజన యువతులకు తీజ్ బుట్టలను అందజేశారు. తీజ్ ఉత్సవాలతో నల్లమల తండాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పాలశీతలీకరణ కేంద్రం అధ్యక్షుడు సీఎంరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



తీజ్ ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్

పకడ్బందీగా ఇంటింటి సర్వే చేపట్టాలి

- జేసీ శివకుమార్‌నాయుడు
- మల్లెబోయిన్ పల్లిలో ఇంటింటి సర్వే పరిశీలన

జడ్చర్ల: రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో చేపడ్తున్న ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడు సూచించారు. మండలంలోని మల్లెబోయిన్‌పల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ అధికారులు చేపడ్తున్న ఇంటింటి సర్వేను శనివారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే చేపడ్తున్న తీరు, వివరాల నమోదు రిజిష్టర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, రైతులు ఉన్నారు.



జడ్చర్ల మండలం మల్లెబోయిన్‌పల్లిలో సర్వేను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడు